www.prajadeevena.com

# ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 151 | బుధవారం | 1 ఏప్రిల్ 2026 | పేజీలు : 04 వెల ₹5


హింస అంటే బలహీనత. మీకు సహనం లేకపోవడం, అంతా సర్దుకుంటుందనే నమ్మకం లేకపోవడం వల్ల మీరు హింసాత్మకంగా మార తారు. బలహీనత కోపానికి దారితీ స్తుంది మరియు కోపం తాత్కాలిక శక్తిని ఇస్తుంది. ఇది డోపింగ్ చేసి క్రీడలో పాల్గొనడం లాంటిది. అహిం స అంటే అంతా మనకు అనుకూ లంగానే జరుగుతుందనే నమ్మకం. అహింస అంటే మన బలాన్ని మ నం నమ్మడం. అందుకే జైనమత ప్ర వర్తకుడిని మహావీరుడు అని పిలుస్తారు. అహింసా ప్రవర్తకుడిని మ హావీరుడు అని పిలుస్తారు! ఆయన అహింస కోసం నిలబడ్డాడు మ రియు ఆయనను గొప్ప వీరుడు అ ని పిలుస్తారు. సహనానికి వీరత్వం కావాలి. అహింసను అనుసరించ డానికి వీరత్వం కావాలి. అహింస ను ఆచరించడమే వీరత్వం, అది పిరికితనం కాదు. మీ భయాలను, కోరికలను మరియు ప్రతికూల ప్ర వృత్తులను అధిగమించడానికి చా లా ధైర్యం కావాలి. అందుకే ఆత్మ జ్ఞానం పొందిన వ్యక్తిని మహావీరు డు - ధైర్యవంతుడు అని పిలుస్తా రు. తీవ్రవాదాలకు దూరంగా ఉండ టమే జైనమతం అందించిన గొప్ప వరం.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ





# జలసంధిలో 'చమురు' తీస్తున్నారు

## హోర్ముజ్ దాటే చమురు నౌకలకు నౌకకు 19 కోట్లు!

అదీ ఇరాన్ కరెన్సీలోనే చెల్లించేలా నిబంధనలు

అమెరికా, ఇజ్రాయెల్ నౌకలపై పూర్తి నిషేధం

నేటి నుంచి యాపిల్, మైక్రోసాఫ్ట్, టెస్లా సంస్థలపైనా దాడులు

18 అమెరికా కంపెనీలకు ఐఆర్‌జీసీ హెచ్చరిక

ఇస్ఫహాన్‌లో బంకర్ బస్టర్ బాంబులతో విరుచుకుపడిన అమెరికా

కీలకమైన అణు, రక్షణ కేంద్రాలకు నష్టం

భారీ పేలుళ్ల వీడియోను పోస్టు చేసిన ట్రంప్

గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు ముమ్మరం

దుబాయ్ తీరంలో కువైట్ చమురు నౌకకు మంటలు

హోర్ముజ్ జలసంధిని దాటే నౌకల నుంచి అధికారికంగా చార్జీల వసూలుకు ఇరాన్ సిద్ధమైంది. జలసంధిలో నౌకల రాకపోకల పర్యవేక్షణ, ఫీజులు, అనుమతులు, నిషేధాలు తదితర అంశాలతో ప్రణాళికను సిద్ధం చేసింది. దీనికి ఇరాన్ పార్లమెంటు సెక్యూరిటీ కమిటీ మంగళవారం ఆమోదం తెలిపింది. ఇరాన్ అధికారిక వార్తా సంస్థ ఐఆర్ఐబీ ఈ వివరాలను వెల్లడించింది.

## ఇక మీకోసం మీరే పోరాడాలి



వెళ్లి మీరే చమురు తెచ్చుకోండి

కాస్త ధైర్యం తెచ్చుకుని వెళ్లి హోర్ముజ్‌ను స్వాధీనం చేసుకోండి

అమెరికా ఎలాంటి సాయమూ చేయదు

యూకే సహా యూరప్ దేశాలపై డొనాల్డ్ ట్రంప్ మండిపాటు

04

# కాంగ్రెసోళ్ళు రాజకీయ రాబందులు



## యుద్ధ ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొంటున్నాం: ప్రధాని మోదీ

పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం ప్రభావం దేశంపై పడకుండా సమర్థంగా ఎదుర్కొంటున్నామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యుద్ధం కారణంగా ఇంధనం ధరలు పెరగకుండా నియంత్రిస్తున్నామని చెప్పారు.



# వారిది అంతర్గత ఒప్పందం

కేరళలో ఎల్‌డీఎఫ్ గెలవాలని కోరుకుంటున్న ప్రధాని

శబరిమల బంగారం కుంభకోణంపై మోదీ ఒక్క మాట మాట్లాడరేం?

కేరళ ఎన్నికల ప్రచార సభల్లో రాహుల్

04

# ప్రజాస్వామ్యయుతంగా ప్రజాభిప్రాయ సేకరణ

## మూసీపై ఆన్‌లైన్లో ప్రజాభిప్రాయ సేకరణ

నిర్వాసితులు, డిఫెన్స్ భూములపై సంప్రదింపులు

విలువైన సూచనలు చేసిన వారితో సబ్ కమిటీ భేటీ

24 గంటలూ అందుబాటులో కేబినెట్ సబ్ కమిటీ

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** మూసీ పునరుజ్జీవ పనులను ప్రజాస్వామ్యయుతంగా చేపడుతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. మూసీపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం సోమవారం సచివాలయంలో జరిగింది. మంత్రి పొన్నం ప్రభాకర్

మిగతా 2 లో



## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికపై రేపటి నుంచి గ్రామ సభలు

కలెక్టర్లకు డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు

## మహిళా సాధికారతకు.. ఉచిత బస్సు ఊతం

290 కోట్ల జీరో టికెట్లు.. రూ.10 వేల కోట్లు ఆదా

ఆర్టీసీని బలోపేతం చేస్తూనే పథకం అమలు

మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.57 వేల కోట్ల రుణాలిచ్చాం

'మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం' అభినందన సభలో డిప్యూటీ సీఎం భట్టి

02

# అసెంబ్లీ సమావేశాలు అభాసుపాలు

దిగ జారిన సభా నాయకుడి ప్రతిష్ఠ

పొంగులేటి అవినీతిపై ప్రజల దృష్టి మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్

బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్


03



# చికెన్ చింత

నేటి నుంచి షాపుల మూసివేత

కిలోకు రూ.30 మార్జిన్ ఇవ్వాలని డిమాండ్




02

రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుంచి దుకాణాలను మూసివేస్తున్నట్లు చికెన్ షాపుల యజమానుల సంఘం ప్రకటించింది. చికెన్ విక్రయాల్లో తమ మార్జిన్ (లాభం) పెంచాలన్న డిమాండ్‌ను పౌల్ట్రీ కంపెనీలు పట్టించుకోనందుకు నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.




# పంచాయతీలకు పండుగ

రూ. 619.85 కోట్ల నిధులు విడుదల

15వ ఆర్థిక సంఘం నిధుల కింద మంజూరు

ఇప్పటివరకు విడతలవారీగా రూ.2,293.74 కోట్లు జమ

త్వరలో మిగతా రూ.729.41 కోట్ల బకాయిలు వచ్చే చాన్స్

02

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధుల కింద కేంద్రం నుంచి రావాల్సి ఉన్న మరికొన్ని నిధులు వచ్చాయి. తాజాగా మంగళవారం రూ. 619.85 కోట్లను కేంద్రం విడుదల చేసింది. ఇందులో టైడ్ గ్రాంట్స్ కింద రూ. 371.91 కోట్లు, అన్‌టైడ్ గ్రాంట్స్ కింద రూ. 247.94 కోట్లు విడుదలయ్యాయి.



## కన్నకొడుకులను చంపి తల్లి ఆత్మహత్య!

భర్త రెండో పెళ్లితో మనస్తాపమే కారణం

పిల్లలకు ఉరేసి ఆపై ఉరేసుకొని బలవన్మరణం

02

## బెంగళూరులో టెకీ దంపతుల ఆత్మహత్య

ఉరేసుకున్న భర్త..17వ అంతస్తు నుంచి దూకేసిన భార్య

# ప్రజాస్వామ్యయుతంగా ప్రజాభిప్రాయ సేకరణ

మొదటి పేజీ తరువాయి

తదితరులు పాల్గొన్నారు. మార్చి 31 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్ లైన్ లో మెయిల్ ఐడీ ద్వారా మూసీ పునరుజ్జీవంపై ప్రజల అభిప్రాయాలు స్వీకరిస్తామని తెలిపారు. ఆన్ లైన్ లో వచ్చిన విలువైన సలహాలు, సూచనలను అన్నింటినీ అధికారులతో కలిసి విశ్లేషణ చేస్తామని చెప్పారు. అభిప్రాయాలు వెల్లడించిన వారితో నేరుగా దశలవారీగా సబ్ కమిటీ సభ్యులు సం ప్రదింపులు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. మూసీ నది ఒడ్డున ఓంకారేశ్వర ఆలయం పనులకు మార్చి 28న శంకుస్థాపన జరిగిందని, ఆ రోజు నుంచి మూసీ ఫేస్ 1, ఫేస్ 2 వరకు చేయాల్సిన పనులకు సంబంధించిన రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. డిఫెన్స్ భూములు, మూసీ నిర్వాసితులతో సంప్రదింపులు, నిర్మాణ డిజైన్లు తుది దశకు తీసుకురావడం, బ్యాంకర్స్ తో మాట్లాడటం ఇలా పనులను ఎక్కడికి అక్కడ విభజన చేసుకొని ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి యావత్ కేబినెట్ సంకల్పాన్ని అర్థం చేసుకొని అధికారులు ఉత్సాహంగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలుస్తుందని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. అధికారులకు ఎలాంటి సలహా, సూచన ఇతర ఏ అవసరాలు ఉన్న సబ్ కమిటీ సభ్యులు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ ఈవీ నరసింహారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, అధికారులు వినయ్ కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, మను చౌదరి, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికపై రేపటి నుంచి గ్రామ సభలు

### కలెక్టర్లకు డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు

'ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఏప్రిల్ 2వ తేదీ నుంచి గ్రామసభలు నిర్వహించాలని జిల్లాల కలెక్టర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. ప్రజా భవన్ నుంచి మంగళవారం సాయంత్రం ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఒకే తరహాలో గ్రామసభలు నిర్వహించాలన్నారు. తొలుత సీఎం సందేశం.. అటుపై రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు.. రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాలను వినిపించాలని తెలిపారు. ఇప్పటికే తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతోపాటు జూన్ 2 నుంచి అమలు కానున్న ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని వివరించాలని, ఇందుకోసం పౌర సంబంధాలు, సాంస్కృతికశాఖల సహకారం తీసుకోవాలని మల్లు భట్టి విక్రమార్క సూచించారు. సీఎస్ కె.రామకృష్ణారావు మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై గ్రామ సభల్లో ప్రజల ఫీడ్ బ్యాక్‌ను సేకరించాలని కలెక్టర్లకు సూచించారు.

# మహిళా సాధికారతకు.. ఉచిత బస్సు ఊతం

- 290 కోట్ల జీరో టికెట్లు.. రూ.10 వేల కోట్లు ఆదా
- ఆర్టీసీని బలోపేతం చేస్తూనే పథకం అమలు
- మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.57 వేల కోట్ల రుణాలిచ్చాం
- 'మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం' అభినందన సభలో డిప్యూటీ సీఎం భట్టి
- పరిశీలనలో ఆర్టీసీ విలీనం: పొన్నం



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం' మహిళా సాధికారతకు ఎంతో ఉపయోగకరంగా మారిందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉచిత బస్సు పథకం కింద ఇప్పటి వరకు 290 కోట్ల జీరో టికెట్లు (ఉచిత ప్రయాణంలో మహిళలకు ఇచ్చే టికెట్) ఇవ్వగా, రూ.10 వేల కోట్ల ప్రయాణ చార్జీలను మహిళలు ఆదా చేసుకున్నారు. ఈ చారిత్రాత్మక మైలురాయిని పురస్కరించుకుని జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళల కోసం మహాలక్ష్మి పథకం ప్రారంభించామని, దీంట్లో భాగంగా ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పించామని గుర్తు చేశారు. ఆర్టీసీని బలోపేతం చేయటానికి చర్యలు తీసుకుంటూనే, మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం నుంచి ఉచిత ప్రయాణ మొత్తాన్ని ఎప్పటికప్పుడు ఆర్టీసీకి చెల్లిస్తున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల మహిళలకు ఉచిత ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతోందని, బస్సు చార్జీలలో మిగిలిన మొత్తాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకునే వెసులుబాటు కలిగిందన్నారు. మహిళా సాధికారతలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని భట్టి విక్రమార్క చెప్పారు. తాము హామీ ఇచ్చినట్లుగా ఈ ఐదేళ్ల కాలంలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల రుణం అందిస్తామని, ఇప్పటికే రూ.57వేల కోట్లు చెల్లించామని తెలిపారు. ఇదే విధంగా కొనసాగితే లక్షన్నర కోట్లు చెల్లించే పరిస్థితి కూడా రావచ్చన్నారు. హైదరాబాద్‌లో నిరుపేదలు నివసించే వాడల్లో మహిళా సంఘాలు పెద్ద సంఖ్య లో ఏర్పాటు చేస్తామని, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు నిధులు ఇచ్చి వారిని వ్యాపారస్థులను చేస్తామని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

### మారుమూల గ్రామాలకూ ఆర్టీసీ: పొన్నం

రాష్ట్రంలో ప్రతి మారుమూల గ్రామానికి కూడా ఆర్టీసీ బస్సు నడిచేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, యూనియన్ల ఏర్పాటు అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, మిగతా ఏ సమస్యలు ఉన్నా.. కార్మికులు తమ దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఆర్టీసీలో విద్యుత్ బస్సులపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, 2018 నుంచే ఆ బస్సుల వాడకం ఆర్టీసీలో ఉందని, దశలవారీగా పెరుగుతున్నాయని గుర్తుచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రతి రోజు సగటున 65 లక్షల మంది ప్రయాణిస్తున్నారని, వారిలో 40 లక్షల మంది మహిళలేనని చెప్పారు. మహాలక్ష్మి పథకం విజయవంతం కావడంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిదని చెబుతూ.. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకి ప్రభుత్వం తరపున మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. తెలంగాణలో కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళా సంఘాలకు అందించిన రుణాలతో 4.78లక్షల మంది మహిళలు చిన్న వ్యాపారాలు ప్రారంభించారని తెలియజేశారు. ఉచిత ప్రయాణంతో మహిళలకు డబ్బులు మిగులుతున్నాయన్నారు. ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి వచ్చిన తర్వాత మహిళా ప్రయాణికుల సంఖ్య అనూహ్యంగా పెరిగిందని ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి తెలిపారు. ఉచిత బస్సు పథకం తమకు ఏ విధంగా సహాయపడుతుందనే విషయాన్ని పలువురు మహిళా ప్రయాణికులు వివరించారు.

# పంచాయతీలకు పండుగ

**రూ.619.85 కోట్లు విడుదల చేసిన కేంద్రం..**

**15వ ఆర్థిక సంఘం నిధుల కింద మంజూరు**

**ఇప్పటివరకు విడతలవారీగా రూ.2,293.74 కోట్లు జమ**

**త్వరలో మిగతా రూ.729.41 కోట్ల బకాయిలు వచ్చే చాన్స్**

**ప్రజా దీవెన, హైదరాబాద్ ::** రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధుల కింద కేంద్రం నుంచి రావాల్సి ఉన్న మరికొన్ని నిధులు వచ్చాయి. తాజాగా మంగళవారం రూ.619.85 కోట్లను కేంద్రం విడుదల చేసింది. ఇందులో టైడ్ గ్రాంట్స్ కింద రూ.371.91 కోట్లు, అన్‌టైడ్ గ్రాంట్స్ కింద రూ.247.94 కోట్లు విడుదలయ్యాయి. టైడ్‌గ్రాంట్స్‌ను గ్రామాల్లో పారిశుధ్య పనులు, తాగునీటి సరఫరాకు అవసరమైన పనుల కోసం, అన్‌టైడ్ గ్రాంట్స్‌ను గ్రామాల్లో ఇతర ఏ అభివృద్ధి పనులకైనా ఉపయోగించవచ్చు. పాలక వర్గాల్లేని కారణంగా కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు చెల్లించే 15వ ఆర్థిక సంఘం నిధులను పెండింగ్‌లో పెట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గతేడాది డిసెంబరులో రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ ఎన్నికలు జరిగి కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ప్రతిపాదన మేరకు కేంద్ర ఆర్థిక శాఖ పాత బకాయిలను చెల్లించడం మొదలుపెట్టింది. 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రాష్ట్రంలోని గ్రామపంచాయతీలకు రూ.3,023.15 కోట్ల నిధులు రావాల్సి ఉండగా... కేంద్రం రెండు నెలలుగా ఈ నిధులను విడుదల చేస్తోంది. రాష్ట్రంలోని 12,760 గ్రామ పంచాయతీలకు మార్చి 31నాటికి బకాయి నిధులను చెల్లించాల్సి ఉండగా.. కేంద్ర ఆర్థికశాఖ ఫిబ్రవరి 5న రూ.259.36 కోట్లు, 12న రూ.387కోట్లు 20న రూ.387.53 కోట్లు, మార్చి 13న 640 కోట్లు, తాజాగా రూ.619.85 కోట్లు విడుదల చేసింది. వీటితో విడుదల చేసిన మొత్తం నిధులు రూ.2,293.74 కోట్లుగా ఉన్నాయి. రాష్ట్రానికి ఇంకా రూ.729.41కోట్ల బకాయిలు రావాల్సి ఉంది. కేంద్రం ఇప్పటి వరకు విడుదల చేసిన నిధులకు సంబంధించిన యూసీ (నిధుల వినియోగ బిల్లులు)లను సమర్పించామని, ఈ మేరకు మిగిలిన బకాయి నిధులను కూడా కేంద్ర ఆర్థికశాఖ త్వరలోనే విడుదల చేసే అవకాశం ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు చెబుతున్నారు.

### పాత, కొత్త సర్పంచ్‌ల మధ్య వివాదం

కేంద్రం పంచాయతీలకు బకాయి నిధులను విడుదల చేయడం వల్ల ఊరట లభిస్తోంది. అయితే రెండేళ్ల తర్వాత విడుదలైన ఈ నిధుల వినియోగం విషయంలో పాత, కొత్త సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల మధ్య వివాదం కొనసాగుతోంది. నిధుల వినియోగంపై స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు కావడంలేదు. ప్రస్తుతం విడుదలైన నిధులను పాత బిల్లుల చెల్లింపులకు కూడా వాడాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయితే కొత్త సర్పంచ్‌లు (ప్రత్యేక అధికారులు/వార్డు సభ్యుల కమిటీలు) ఆ నిధులను పాత పనులకు కాకుండా కొత్త పనులకే కేటాయిస్తామని పట్టుబడుతుండటంతో వివాదం కొనసాగుతోంది. కొన్నిచోట్ల మాత్రం ఏ సమస్యలేకుండా బకాయి నిధులను చెల్లించేందుకు ముందుకు వస్తున్నారు. మరికొన్ని చోట్ల ఎంబీ రికార్డులు లేకపోవడం, ఇతర కారణాలతో బకాయి చెల్లింపులకు ఆటంకం ఏర్పడుతోంది.

# చికెన్ చింత

### పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్‌ను తగ్గించటంపై చికెన్ షాపుల యజమానుల నిరసన

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం నుంచి దుకాణాలను మూసివేస్తున్నట్లు చికెన్ షాపుల యజమానుల సంఘం ప్రకటించింది. చికెన్ విక్రయాల్లో తమ మార్జిన్ (లాభం) పెంచాలన్న డిమాండ్‌ను పౌల్ట్రీ కంపెనీలు పట్టించుకోనందుకు నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా పౌల్ట్రి యజమానులు రిటైల్ దుకాణాలకు కిలో మీద రూ.26 మార్జిన్ ఇస్తున్నారని, దానిని పెంచకపోగా ఇటీవల ఏకంగా రూ.16కి తగ్గించారని పేర్కొన్నారు. ఇది తమను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టే నిర్ణయమన్నారు. మార్జిన్‌ను కిలోకు రూ.30కి పెంచాలని, అప్పటి వరకు దుకాణాలు తెరిచేది లేదని స్పష్టం చేశారు. కాగా, బుధవారం నుంచి షాపులు మూసేస్తుండటంతో హోటళ్లలో కూడా చికెన్ బిర్యానీలు, చికెన్ వంటకాలకు బ్రేక్ పడనుంది. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా కమర్షియల్ గ్యాస్ కొరతతో ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న తమకు.. చికెన్ దుకాణాల బంద్‌తో నష్టాలు మరింత పెరుగుతాయని హోటళ్ల యజమానులు వాపోతున్నారు.

# కన్నకొడుకులను చంపి తల్లి ఆత్మహత్య!

### భర్త రెండో పెళ్లితో మనస్తాపమే కారణం

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తమ వివాహ బంధాన్ని మరిచి భర్త రెండో పెళ్లి చేసుకున్నాడనే కారణంతో మనస్తాపం చెందిన ఓ మహిళ తీవ్ర నిర్ణయం తీసుకుంది. భర్త చేసిన పనిని తట్టుకోలేక ఈ లోకంలో ఉండలేక.. అల్లారుముద్దుగా పెంచుకున్న తన ఇద్దరు కుమారులకు ముందుగా ఉరి వేసింది. ఆపై తాను కూడా ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ హృదయ విదారక ఘటన హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి పోలీసుస్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం బోడ మాణిక్యం తండాకు చెందిన బానోజు ప్రవీణ్‌కుమార్, చంద్రపేట తండాకు చెందిన స్రవంతి(28)కి 13 ఏళ్ల క్రితం వివాహమైంది. ప్రవీణ్, స్రవంతి దంపతులకు కార్తీక్ (10) కౌశిక్ (8) అనే కుమారులు ఉన్నారు. బతుకుదెరువు కోసం హైదరాబాద్ వచ్చిన ఈ దంపతులు కూకట్‌పల్లి పరిధిలోని కైత్లాపూర్ రాఘవేంద్రకాలనీలో నివాసం ఉంటున్నారు. ప్రవీణ్ డ్రైవర్‌గా పనిచేస్తూనే కోర్‌కటింగ్ సివిల్ పనులకు కూడా వెళుతుంటాడు. కొన్నాళ్లపాటు వీరి కాపురం సజావుగానే సాగింది. అయితే, ప్రవీణ్ రెండేళ్ల క్రితం చెన్నారావుపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహేశ్వరి (సోనీ) అనే యువతిని పెళ్లి చేసుకున్నాడు. దీంతో ప్రవీణ్- స్రవంతి దంపతుల మధ్య గొడవలు మొదలయ్యాయి. కొన్నాళ్ల కాపురం తర్వాత సదరు యువతి ప్రవీణ్‌ను వదిలి వెళ్లిపోయింది. ప్రస్తుతం ప్రవీణ్.. తన మొదటి భార్య స్రవంతితోనే ఉంటున్నాడు. అయితే, దంపతుల మధ్య గొడవలు పెరగ్గా... స్రవంతి పిల్లలిద్దరినీ తీసుకొని నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ నుంచి పుట్టింటికి వెళ్లిపోయింది. భర్త ప్రవీణ్‌తో జరుగుతున్న గొడవలను తన తల్లిదండ్రులకు చెప్పింది. దీంతో గ్రామంలో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ నిర్వహించి ప్రవీణ్‌ను మందలించారు. అనంతరం స్రవంతి, పిల్లలను తీసుకొని ప్రవీణ్ సోమవారం మధ్యాహ్నానికి హైదరాబాద్ చేరుకున్నాడు. అయితే, మంగళవారం ఉదయం భార్యభర్తల మధ్య మరోసారి గొడవ తలెత్తింది. అనంతరం డ్యూటీకి వెళ్లిన ప్రవీణ్ మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చేసరికి స్రవంతి, ఇద్దరు పిల్లలతో సహా ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకొని ఉంది. విషయం తెలిసి ఘటనా స్థలికి చేరుకున్న బాలానగర్ ఏసీపీ నర్సింహరెడ్డి వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించారు. అయితే, ప్రవీణ్ తనని చంపేస్తానని బెదిరిస్తున్నాడని స్రవంతి తన సోదరుడికి పంపిన వీడియోను పోలీసులు స్రవంతి మొబైల్ ఫోన్‌లో గుర్తించారు. కాగా, పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య చేసుకుందనే విషయం తెలిసి ఆగ్రహించిన స్రవంతి కుటుంబసభ్యులు బోడ మాణక్యం తండాకు చేరుకొని ప్రవీణ్ ఇంటికి నిప్పు పెట్టినట్టు సమాచారం.

# బెంగళూరులో టెకీ దంపతుల ఆత్మహత్య

### ఉరేసుకున్న భర్త..17వ అంతస్తు నుంచి దూకేసిన భార్య

**గజ్వేల్ :** అతడు, ఆమె బాల్యస్నేహితులు.. సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించాక మనసులు కలిశాయి! పెళ్లి చేసుకొని రెండేళ్లుగా ఒకేగూటికింద ఉంటున్నారు. ఉన్నట్టుండి అతడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భర్తను ఆ స్థితిలో చూసి హతాశురాలైన ఆమె అపార్ట్‌మెంట్‌పై నుంచి దూకేసి ప్రాణాలు తీసుకుంది. బెంగళూరులో జరిగిందీ విషాదం. మృతుడు సిద్దిపేట జిల్లా ములుగు మండలం అన్నాసాగర్ గ్రామానికి చెందిన 32 ఏళ్ల కుంట భానుచందర్ రెడ్డి! కుమారుడు విదేశాల్లో చక్కగా ఉద్యోగం చేస్తున్నాడనుకుంటున్న భానుచందర్ తల్లిదండ్రులకు.. కుమారుడు ఇకలేడన్న వార్త చెవినపడటంతో అతడు బెంగళూరులో ఉండటం ఏమిటి? ఆత్మహత్య చేసుకోవడం ఏమిటి? అని నమ్మలేకపోతున్నారు. భర్త చనిపోయిన వెంటనే ప్రాణాలు విడిచిన ఆమె సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని, మేడ్చల్‌కు చెందిన 31 ఏళ్ల బీబీ షాజియా సిరాజ్! భానుచందర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా కెనడాలో 12 ఏళ్లు ఉద్యో గం చేశాడు. కొలువు పోవడంతో ఏడాదిన్నర పాటు అక్కడ తీవ్ర ఆర్థిక ఇబ్బందులెదుర్కొన్నాడు. ఎలాగో అలా స్వదేశానికి వచ్చేసినా తల్లిదండ్రులు విజయలక్ష్మి-రఘుపతి రెడ్డికి తాను కెనడాలోనే ఉన్నానంటూ నమ్మిస్తూవచ్చాడు. రెండేళ్ల క్రితం షాజియా సిరాజ్‌ను పెళ్లి చేసుకున్నాడు. ఆమెతో కలిసి బెంగళూరులోని కొత్తనూరులో ఓ ఫ్లాట్ తీసుకొని ఉంటున్నాడు. కొన్నాళ్లుగా అతడు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిసింది. రంజాన్‌కు షాజియా మేడ్చల్‌లోని తన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి సోమవారమే తిరిగొచ్చింది. ఉదయం భానుచందర్ తలుపులు తీయకపోవడంతో ఇరుగుపొరుగు సాయంతో డోర్స్ తీసి లోపలికి వెళ్లింది. అప్పటికే భానుచందర్ ఓ గదిలో ఉరికివేలాడుతున్న స్థితిలో ఆమెకు కనిపించాడు. అతడి మృతదేహాన్ని చూసిన షాజియా వెంటనే అపార్ట్‌మెంట్ 17వ అంతస్తు నుంచి కిందకు దూకేసింది. ఈ ఘటనలో తీవ్రగాయాలతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. ఫ్లాట్‌లో భానుచందర్ రాసిన సూసైడ్ నోట్ లభించింది. తన చావుకు తానే కారణమని, షాజియాను ఏమీ అనొద్దని, ఇందులో ఆమె తప్పు లేదని, ఆరోగ్యం సహకరించక పోవడం వల్లే చనిపోతున్నానంటూ నోట్‌లో భానుచందర్ రాశాడు. అయితే భాను, షాజియా మధ్య మనస్పర్థలే ఈ ఘటనకు కారణం అని భావిస్తున్నట్లుగా డీసీపీ మిథున్ పేర్కొన్నారు.

# మద్యం మత్తులో మృగమై.. భార్య, ఇద్దరు పిల్లలపై రోకలితో దాడి

### కుటుంబకలహాల నేపథ్యంలో భర్త ఘాతుకం

**ప్రజా దీవెన, ఆమనగల్లు :** మద్యం మత్తులో ఓ వ్యక్తి మృగంలా మారాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో విచక్షణ కోల్పోయి.. భార్య, నిద్రలో ఉన్న తన ఇద్దరు పిల్లలను రోకలితో కొట్టాడు. ఈ దెబ్బకు భార్యతోపాటు ఆ పిల్లల్లోని ఆరేళ్ల కుమారుడు ప్రాణాలు కోల్పోగా.. కుమార్తె ఆస్పత్రిపాలైంది. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం పులిగోనిపల్లి తండాలో సోమవారం రాత్రి ఈ ఘటన జరిగింది. పులిగోనిపల్లి తండాకు చెందిన బాణావత్ రాంధ్లసనాయక్‌కు రాంనుంతల తండాకు చెందిన కవిత(32)తో కొన్నేళ్ల క్రితం వివాహమైంది. వీరికి పావని(12), పవిత్ర(10), ప్రణీత(8), హర్ష(6) అనే పిల్లలు ఉన్నారు. రాంధ్లసనాయక్ ఆమనగల్లు సూర్యలక్ష్మి కాటన్ మిల్లులో కార్మికుడు కాగా అనిత కూలి పనులకు వెళ్తూ కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటుంది. పవిత్ర, పావని ఆమనగల్లులో ఓ హాస్టల్ ఉంటూ చదువుకుంటున్నారు. ఇందులో పవిత్ర.. రాంధ్లసనాయక్ పక్కింటిలోనే ఉంటున్న తమ నాయనమ్మ ఇంట్లో ప్రస్తుతముంది. ప్రణీత, హర్ష మాత్రం తల్లిదండ్రుల వద్దే ఉంటున్నారు. అయితే, మద్యానికి బానిసైన రాంధ్లసనాయక్.. మద్యం మత్తులో ఇంటికి వచ్చి నిత్యం భార్యతో గొడవ పడుతుండేవాడు. ఇదే క్రమంలో సోమవారం రాత్రి కూడా మద్యం సేవించి ఇంటికి ఆలస్యంగా రాగా దంపతుల మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో విచక్షణ కోల్పోయిన రాంధ్లసనాయక్.. రోకలితో భార్య కవితను కొట్టాడు. అనంతరం అక్కడే నిద్రలో ఉన్న కుమారుడు హర్ష, కూతురు ప్రణీతను కూడా బాదాడు. పక్కింట్లో ఉన్న రాంధ్లసనాయక్ తల్లి, కూతురు పవిత్ర మంగళవారం ఉదయం వచ్చి చూసేసరికి కవిత, హర్ష, ప్రణీతలు రక్తపుమడుగులో పడి ఉన్నారు. దీంతో జరిగిన ఘోరం బయటప్రపంచానికి తెలిసింది. అయితే, కవిత, హర్ష అప్పటికే ప్రాణాలు కోల్పోగా.. కొనఊపిరితో ఉన్న ప్రణీతను స్థానికులు హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ప్రణీత పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉంది. కవిత సోదరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. నిందితుడు రాంధ్లసనాయక్‌ను అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. కాగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రణీత వైద్య అవసరాలకోసం మహేశ్వరం ఏసీపీ జానకి రెడ్డి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆడ బిడ్డల చదువులకు సహకారం అందిస్తానని తెలిపారు.



# ట్యాంక్‌బండ్ శివకు రూ.5లక్షల సాయం

## అతడి కుమారుడికి హోంగార్డు ఉద్యోగం.. స్వయంగా అందజేసిన సీఎం రేవంత్‌రెడ్డి

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ట్యాంక్‌బండ్ శివకు ప్రభుత్వం తరపున సీఎం రేవంత్‌రెడ్డి ఆర్థిక సాయం చేశారు. శివ కుటుంబానికి రూ.5 లక్షలతోపాటు అతడి కుమారుడు వేణుమాధవ్‌కు హోంగార్డు ఉద్యోగ నియామకపత్రాన్ని అందజేశారు. ట్యాంక్‌బండ్ పై నుంచి ప్రమాదశాత్తు పడిన, ఆత్మహత్య చేసుకోవాలని దూకిన.. ఎంతో మందిని శివ కాపాడారు. ప్రస్తుతం ఉపాధి లేక కుటుంబ పోషణ భారమై శివ కుటుంబం ఇబ్బందులు పడుతుండగా, ఆ విషయం సీఎం దృష్టికి వచ్చింది. ప్రభుత్వం తరఫున సాయం అందించాలని అప్పట్లో అధికారులను సీఎం ఆదేశించారు. తాజాగా మంగళవారం శివకు ఆర్థిక సాయంతోపాటు అతడి కుమారుడికి హోంగార్డు ఉద్యోగ నియామక పత్రాన్ని సీఎం ఆందజేశారు. ఉపాధి కోసం ట్యాంక్‌బండ్ సమీపంలో తనకు ఒక స్విమ్మింగ్ పూల్ నిర్మించి ఇవ్వాలని శివ కోరగా.. చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ ఇంటిని సైతం మంజూరు చేయాలని సూచించారు.

### 6న బాసరకు సీఎం రేవంత్

ఈనెల 6వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి నిర్మల్ జిల్లాలోని బాసర జ్ఞాన సరస్వతీ క్షేత్రానికి రానున్నారు. ఆలయ పునిర్నిర్మాణ పనులను ఆయన భూమి పూజ చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు బాసరకు వచ్చారు. కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు.

# ఆటో ఎల్‌పీజీ సరఫరాను పెంచండి

## కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రికి ఉత్తమ్ లేఖ

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** వాహనాలకు ఎల్‌పీజీ గ్యాస్ సరఫరాలో ఏర్పడిన సంక్షోభాన్ని నివారించేందుకుగాను సరఫరాలను పెంచాలని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాశారు. గ్యాస్ కొరత కారణంగా రాష్ట్రంలో ఆటో రంగంపై తీవ్ర ప్రభావం పడిందని తెలిపారు. 'రాష్ట్రంలో సుమారు లక్ష ఎల్‌పీజీ ఆటో రిక్షాలు తిరుగుతున్నాయి. ఆటో ఎల్‌పీజీ గ్యాస్‌ను ప్రభుత్వ, ప్రైవేటు ఆపరేటర్లు వేర్వేరుగా అందిస్తున్నాయి. ఐవోసీఎల్, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్ వంటి పీఎస్‌యూలు సమష్టిగా 33 అవుట్‌లెట్లను నిర్వహి స్తూ 20 శాతం వాటా కలిగి ఉండగా.. ప్రైవేటు ఆపరేటర్లు రాష్ట్రంలో 110 అవుట్‌లెట్లతో 80శాతం మార్కెట్ వాటా కలిగి ఉన్నాయి' అని లేఖలో ఉత్తమ్ వివరించారు. ప్రస్తుతం నెలకొన్న సరఫరా పరిమితుల కారణంగా రోజుకు సుమారు 55 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్‌పీజీ కొరత ఏర్పడిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ రంగ సంస్థల నుంచి సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో వాటి అవుట్‌లెట్లన్నింటిలో కార్యకలాపాలకు ఇబ్బందులు తలెత్తాయని, వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వ రంగ సంస్థల అవుట్‌లెట్లలో ఆటో ఎల్‌పీజీ లభ్యతను పెంచాలని కోరారు. ప్రభుత్వరంగ అవుట్‌లెట్లలో ఆటో ఎల్‌పీజీ ప్రస్తుత ధర లీటరుకు రూ.75 ఉండగా ప్రైవేటు కంపెనీలు లీటరుకు రూ.93 విక్రయిస్తున్నాయని, కొరతను ఆసరాగా చేసుకుని ఎక్కువ ధరకు విక్రయించే అవకాశం ఉందని కేంద్ర మంత్రికి వివరించారు. ప్రజా రవాణా, ఆటో డ్రైవర్ల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# బాలుడిపై లైంగిక దాడి, వేధింపులు

## అలంపూర్ బీఆర్ఎస్ కౌన్సిలర్‌పై పోక్సో కేసు నమోదు

**అలంపూర్, మార్చి 31 :** జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ మునిసిపాలిటీలోని మూడో వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఆసిఫఖాన్‌పై మంగళవారం పోక్సో కేసు నమోదైంది. 2024 నవంబరులో అలంపూర్ పట్టణానికి చెందిన ఓ బాలుడిని గాంధీ విగ్రహం దగ్గరకు రావాలని ఆసిఫఖాన్ ఫోన్ చేశారు. వచ్చిన బాలుడిని ఆసిఫఖాన్, పరశురాం, మరో ఇద్దరు వ్యక్తులు అపహరించి ర్యాలంపాడు దగ్గర గల పహాడ్ వద్దకు తీసుకెళ్లారు. అక్కడ బాలుడిపై ఆసిఫఖాన్ లైంగిక దాడి చేయగా, ఈ విషయం బయటకు పొక్కకుండా మొదట జాగ్రత్తపడ్డారు. ఆసిఫఖాన్ బాలుడితో మాట్లాడిన ఆడియోను అప్పటి బీఆర్ఎస్ కౌన్సిలర్ ఇంతియాజ్ అలీతో కలిసి బాధితుడు సోషల్ మీడియాలో వైరల్ చేశాడు. దీంతో వారిద్దరిపై రూ. 60 లక్షలకు ఆసిఫఖాన్ పరువునష్టం దావా వేయగా, ఆ కేసు నమోదైన విషయం ఇప్పుడు నోటీసులు వచ్చేవరకు బాధితుడికి తెలియదు. దీంతో బాలుడు లైంగిక దాడి ఘటనపై పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశాడు. కౌన్సిలర్‌పై కేసు నమోదుచేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఐదేళ్ల చిన్నారి అసభ్య దృశ్యాల చిత్రీకరణ

## టిప్‌లైన్ సమాచారంతో నిందితుడి అరెస్టు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఐదేళ్ల చిన్నారి అసభ్య దృశ్యాలను చిత్రీకరించిన ఘటనలో నిందితుడిని అరెస్టు చేసినట్లు సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరక్టర్ శిఖాగోయల్ తెలిపారు. చిన్నారులపై లైంగిక వేధింపులకు సంబంధించిన దృశ్యాలను నిరోధించే టిప్‌లైన్ ద్వారా అందిన సమాచారాన్ని తమ చైల్ డ ప్రొటెక్షన్ యూనిట్ లోతుగా విశ్లేషించిందని, సేకరించిన వీడియోలో ఉన్న ఆధారాలను సాంకేతికతతో పరిశీలించిన తర్వాత ఈ నేరం హైదరాబాద్‌లో జరిగినట్లు గుర్తించామని ఆమె వివరించారు. నిందితుడు గోల్కొండ కుమ్మరివాడి నివాసి మహ్మద్ అహ్మద్‌గా నిర్ధారించి అతడ్ని అరెస్టు చేశామని ఆమె తెలిపారు. బాధితురాలికి నిందితుడు అన్నయ్య వరుస అవుతాడని, చిన్నారి అతడ్ని ప్రేమతో భయ్యా అని పిలిచేదని, ఈ నమ్మకాన్ని ఆసరాగా తీసుకుని ఇంట్లో ఎవరూ లేని సమయంలో బాలికను ఇంటి టెర్రస్ పైకి తీసుకెళ్లి అసభ్య దృశ్యాలను చిత్రీక రించేవాడని తమ విచారణలో వెల్లడైనట్లు పేర్కొన్నారు. పిల్లల సంరక్షణ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# మంచిరేవులలో నాగిరెడ్డి కుంట కబ్జా

## రంగంలోకి దిగి ఫెన్సింగ్ వేసిన హైడ్రా

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** భాగ్యనగరంలో ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేస్తున్న వారిపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. ప్రజల ఫిర్యాదుల మేరకు స్పందిస్తూ, రియల్ ఎస్టేట్ మాఫియా , అక్రమ కట్టడాల నుంచి కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకుంటోంది. రాజేంద్రనగర్ పరిధిలోని మంచిరేవుల నాగిరెడ్డి కుంట చెరువు వద్ద రియల్ ఎస్టేట్ సంస్థలు చేస్తున్న భారీ అక్రమాలను హైడ్రా అడ్డుకుంది. చెరువు ఉనికిని మాయం చేసేందుకు చుట్టూ టిన్ షీట్లు కప్పి లోపల కబ్జా చేసే ప్రయత్నాన్ని అధికారులు భగ్నం చేశారు. అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగించి, చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, ఇది ప్రభుత్వానికి చెందిన చెరువు స్థలం అని తెలియజేస్తూ హైడ్రా బోర్డులను ప్రతిష్టించారు. ట్రాఫిక్ సమస్యలకు ప్రధాన కారణమవుతున్న గండిమైసమ్మ–మియాపూర్ ప్రధాన రహదారిపై హైడ్రా కీలక చర్యలు తీసుకుంది. 150 ఫీట్ల వెడల్పు ఉండాల్సిన ఈ రహదారిని ఆక్రమించి అక్రమంగా నిర్మించిన 10 షాపులను అధికారులు కూల్చివేశారు. ఈ ఆక్రమణల వల్ల వాహనదారులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించారు. అయితే, ఈ కూల్చివేతలు ఆకస్మికంగా కాకుండా, రెండు నెలల ముందే నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారమే నిర్వహించినట్లు హైడ్రా వెల్లడించింది. దీనితో ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి లభించింది. ఘటకేసర్ పరిధిలోని అవుషాపూర్‌లో 1440 గజాల విలువైన పార్కు స్థలాన్ని హైడ్రా రక్షించింది. ఒక లేఅవుట్‌లో పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని కొందరు అక్రమార్కులు ప్లాట్లుగా మార్చి అమ్మేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న హైడ్రా బృందం వెంటనే రంగంలోకి దిగి ఆక్రమణలను తొలగించింది. ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి, ఇది ప్రభుత్వ పార్కు స్థలమని బోర్డులు ఏర్పాటు చేసింది.

# అసెంబ్లీ సమావేశాలు అభాసుపాలు

**దిగ జారిన సభా నాయకుడి ప్రతిష్ఠ**

**పొంగులేటి అవినీతిపై ప్రజల దృష్టి మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్**

**బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్ హరీశ్**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** అసెంబ్లీ సమావేశాలు దిశా నిర్దేశం లేకుండానే ముగిశాయని బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ నేత టీ హరీశ్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారంటీలపై స్పష్టత వస్తుందని ఆశలు పెట్టుకున్న ప్రజలకు సర్కారు నిరాశే మిగిల్చిందని మంగళవారం అసెంబ్లీ మీడియా హాలులో జరిగిన మీడియా సమావేశంలో చెప్పారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు జవాబివ్వకుండా తొండలు, కండల భాష మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. సభా నాయకుడికి ఉన్న ప్రతిష్ఠను దిగజార్చారన్నారు. కాంగ్రెస్ పాలకులు ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా విపక్షాలపై ఎదురు దాడి చేయడం తప్ప సభా మర్యాదను పాటించలేదని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై చర్చకు సర్కారు ముందుకు రాలేదని, అసెంబ్లీ సమావేశాల్లో సగం రోజులు కూడా ప్రశ్నోత్తరాలు జరగలేదని చెప్పారు. ఇక ఢిల్లీ నుంచి సీఎం వస్తున్నారని.. ఏకంగా 4 గంటల టీ బ్రేక్ ఇచ్చారని, ఆర్థిక మంత్రి ప్రిపేర్ కావడానికి 3 గంటలు వేచి చూసేలా చేశారన్నారు. ఇంట్లో ప్రిపేర్ అయి రావాలే గానీ.. సభకు వచ్చాక ప్రిపేరవుతారా? అని ఆయన ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అవినీతిని సాక్ష్యాధారాలతో తాము సభలో బయటపెడితే ప్రజల దృష్టి మళ్లించడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేశారని ఆరోపించారు. ఆర్థిక మంత్రిగా భట్టి విక్రమార్కను తాను వ్యక్తిగతంగా విమర్శించలేదన్న హరీశ్.. ఆయన బడ్జెట్‌నుమాత్రమే విమర్శించానని చెప్పారు. తెలంగాణ ప్రజలు, వారి సమస్యలు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వం కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం మార్చి30న అసెంబ్లీని అర్ధంతరంగా ముగించారన్నారు. 2 రోజులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసి.. ప్రభుత్వం తాననుకున్న బిల్లులను ఆమోదించుకుందని హరీశ్ చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలతోపాటు రెండేళ్లుగా సీఎం రేవంత్ రెడ్డి భాషపై కూడా ఎథిక్స్ కమిటీకి సిఫారసు చేయాలన్నారు. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్లు కొట్టుకు పోయాయని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని హరీశ్ స్పష్టం చేశారు. ఆయన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిద్దాం అని కేంద్ర మంత్రులు సీఆర్ పాటిల్, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లతోపాటు కాళేశ్వరంపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ నేతలకు యాదాద్రి–భువనగిరి, చొప్పదండి, జగిత్యాల, సిద్దిపేట ప్రాంతాలకెళితే కాళేశ్వరంతో పండిన పచ్చని పంట పొలాలు కనిపిస్తాయన్నారు.

# కేబీఆర్ పార్కు వద్ద పనులు చేసుకోవచ్చు

## రోడ్లు, వంతెనలకు ఇబ్బంది లేదు

## పిటిషనర్ల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోండి

## హైకోర్టు సూచన.. స్టేకు నిరాకరణ

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** నగరంలోని కేబీఆర్ పార్కు చుట్టుపక్కల ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే ఉద్దేశంతో చేపడుతున్న పైవంతెనలు, అండర్‌పాస్‌లు, ఇతర పనులపై తక్షణం స్టే విధించేందుకు మంగళవారం హైకోర్టు నిరాకరించింది. పర్యావరణ సున్నిత ప్రాంతం (ఎకో సెన్సిటివ్ జోన్)గా ఉన్న ఆ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం వంటి అనుమతించిన పనులు చేసుకోవచ్చని తెలిపింది. పర్యావరణ సున్నిత ప్రాంతాల్లో మైనింగ్, రిజర్వాయర్లు, ఆనకట్టలు వంటి నిర్మాణాలపై నిషేధం ఉంటుందని, ట్రాఫిక్ నియంత్రణకు ఉద్దేశించిన రోడ్లు, అండర్‌పాస్‌ల పనులకు వర్తించదని పేర్కొంది. పనులు చేపట్టే క్రమంలో పిటిషనర్ల అభ్యంతరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేసింది. కేబీఆర్ పార్కు వద్ద భారీ నిర్మాణాలు చేపట్టడాన్ని వ్యతిరేకిస్తూ.. పర్యావరణవేత్త డాక్టర్ కే పురుషోత్తంరెడ్డి, టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక సంపాదకుడు కింగ్‌షుక్ నాగ్, కాజల్ మహేశ్వరి తదితరులు 2021లో వేర్వేరుగా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. వీటిపై తాజాగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదిస్తూ..నిబంధనలకు విరుద్ధంగా, ప్రజాభిప్రాయం సేకరించకుండా పనులు చేపట్టారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదిస్తూ.. హైకోర్టు 2021లో ఇచ్చిన ఉత్తర్వులకు లోబడే పనులు జరుగుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి తెలుసుకునేందుకు సమయం ఇవ్వాలని అడిషనల్ సొలిసిటర్ జనరల్ నర్సింహ శర్మ విన్నవించారు. వాదనలు విన్న ధర్మాసనం.. నిర్మాణాల కోసం పార్కు ప్రాంతంలో చెట్లను నరికేస్తున్నారా? అటవీ ప్రాంతాన్ని తొలగిస్తున్నారా? అని పిటిషనర్ల తరఫు న్యాయవాదులను ప్రశ్నించింది. దీనికి వారు సమాధానం ఇస్తూ చెట్ల సంగతి తెలియదని, కానీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. బఫర్ జోన్‌లో నిషేధిత పనులు, నియంత్రిత పనులు ఏమిటో కొంత పరిశోధన చేసి వివరాలతో రావాలని వారికి సూచించింది. పనుల ప్రస్తుత పరిస్థితిపై అదనపు కౌంటర్ పిటిషన్లు దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.

# అప్పుల ఊబిలోకి తెలంగాణ : కల్వకుంట్ల కవిత

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ సర్కార్ అప్పుల ఊబిలోకి నెట్టేస్తోందని, రోజువారీ ఖర్చులకు ఆర్బీఐ దగ్గర చేయించాల్సిన దుస్థితికి తెచ్చారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కాగ్ 2024–25 నివేదికలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వెల్లడించిన అంశాలు ఆందోళన కలిగిస్తున్నాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే.. సంపద పెంచుతాం.. పేదలకు పంచుతామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్.. 2024–25 ఆర్థిక సంవత్సరంలో రెండురోజులు మినహా మిగతా అన్నిరోజులు ఆర్బీఐ నుంచి చేబదులుగా రూ.1.30 లక్షల కోట్లమేర అప్పు తెచ్చి రాష్ట్రాన్ని నెట్టుకురావడం సిగ్గుచేటన్నారు.



# అకాలవర్షం అన్నదాత ఆగమాగం

**గాలివానతో వాలిన వరి, మొక్కజొన్న.. నేలరాలిన మామిడి**

**తడిసిన పసుపు, పొద్దుతిరుగుడు పంటలు**

**కన్నీటిపర్యంతమవుతున్న రైతులు**

**పలుచోట్ల తీగలపై విరిగిపడ్డ చెట్ల కొమ్మలు**

**విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం**

**జగిత్యాల, మంచిర్యాల, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వేల ఎకరాల్లో పంట నష్టం**

**నష్టంపై జిల్లాలవారీ ప్రాథమిక అంచనాలు**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** అకాలవర్షం యాసంగి పంటలను దెబ్బతీసి రైతులను ఆగమాగం చేసింది. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు ఉమ్మడి కరీంనగర్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. గింజ గట్టిపడే దశలో నవనవలాడుతున్న వరిపంట వాలిపోయింది. కంకుల దశకొచ్చి నిటారుగా ఉన్న మొక్కజొన్న పంట కూడా గాలివాన ఉధృతికి నేలపై తివాచీ పరిచినట్లుగా ఒడిగిపోయింది. టెంకదశలో ఉన్న మామిడి రాలిపోవడంతో భారీ మొత్తంతో తోటలను కొనుకున్న రైతులైతే లబోదిబోమంటున్నారు. విద్యుత్తు స్తంభాలు కూలిపోయాయి. చెట్లు, కొమ్మలు విరిగి తీగలపై పడ్డాయి. ఫలితంగా అనేకచోట్ల విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి తదితర మార్కెట్ యార్డుల్లో అమ్మకానికి తెచ్చిన మక్కలు, పసుపు పంటలు తడిసిపోయాయి. మిరప పంటకూ భారీగానే నష్టం జరిగింది. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా 6,155 ఎకరాల్లో మామిడి పంట దెబ్బతింది. 1,200 ఎకరాల్లో వరి, 1,400 ఎకరాల్లో మొక్కజొన్న, 550 ఎకరాల్లో నువ్వుల పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు గుర్తించారు. జిల్లాలో 40చోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడటంతో విద్యుత్తు లైన్లు దెబ్బతిన్నాయి. కథలాపూర్ మండలం తక్కలపల్లిలో 11 కేవీ విద్యుత్తు స్తంభాలు నేల కూలాయి. వెల్గటూరు మండలం బీరుసాని గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వంట గదిపై చెట్టు విరిగిపడింది. భీమారం, మేడిపల్లి, ఇబ్రహీంపట్నం తదితర మండలాల్లో చెట్టు కొమ్మలు రోడ్డుపై విరిగిపడ్డాయి. సిరిసిల్ల జిల్లాలో మొక్కజొన్న, మామిడి పంటలతో పాటు కల్లాల వద్ద ఆరబోసిన పొద్దుతిరుగుడు గింజలు తడిసిపోయాయి. గంభీరావుపేట మండలం దమ్మన్నపేట, కుర్తిలింగం పల్లి గ్రామాల్లో మామిడి పంటకు నష్టం వాటిల్లింది. జిల్లాలోని పలు మండలాల్లో వరి గింజలు నేలరాలాయి. కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని పారువెల్ల, మాదాపూర్‌లో మొక్కజొన్న పంట నేలవాలింది. మామిడికాయలు రాలిపోయాయి. పెద్దపల్లి జిల్లాలో 2,231 ఎకరాల్లో వరి, మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. అంతర్గాం, ధర్మారం, ఓదెల, పాలకుర్తి, పెద్దపల్లి, కాల్వశ్రీరాంపూర్, సుల్తానాబాద్ మండలాల్లోని 55 గ్రామాల్లో 410 ఎకరాల్లో వరి పంట, 1,757 ఎకరాల్లో మొక్కజొన్న పంట దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. మంచిర్యాల జిల్లాలో 2,143 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. 1,792 ఎకరాల్లో మొక్కజొన్న, 351 ఎకరాల్లో వరి పంటకు నష్టం కలిగింది. గాలులతో కొన్నిచోట్ల విద్యుత్తు స్థంభాలు కూలాయి. జైపూర్, నెన్నెల, భీమారం, చెన్నూర్‌లో మామిడి కాయలు నేలరాలడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలంలో చెట్లు విరిగి తీగల మీద పడటంతో విద్యుత్త సరఫరాకు అంతరాయం ఏర్పడింది. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 2,600 ఎకరాల్లో వరి సహా మొత్తంగా 2,800 ఎకరాల్లో పంటలకు నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డుకు తెచ్చిన పసుపు పంట పూర్తిగా తడిసిపోయింది. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలో వందల ఎకరాల్లో జొన్న, మక్క పంటలకు నష్టం వాటిల్లింది. ఉడికించి కల్లాల్లో ఆరబెట్టిన పసుపు తడిసిపోయింది. భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దేవరాంపల్లి,, ఆదివారంపేట గ్రామాల్లో వరిపంట నేలకొరిగింది. తాడిచర్లలో 50 ఎకరాల్లోని మామిడితోటలో కాయలు రాలిపోయాయి. ములుగు జిల్లా తాడ్వాయి–ఏటూరునాగారం మధ్య హైవేపై ఎండిపోయిన చెట్టు కూలిపోవడంతో గంటపాటు రాకపోకలు నిలిచిపోయాయి.

# జలసంధిలో 'చమురు' తీస్తున్నారు

**హోర్ముజ్ దాటే చమురు నౌకలకు నౌకకు 19 కోట్లు!**

**అదీ ఇరాన్ కరెన్సీలోనే చెల్లించేలా నిబంధనలు**

**అమెరికా, ఇజ్రాయెల్ నౌకలపై పూర్తి నిషేధం**

**నేటి నుంచి యాపిల్, మైక్రోసాఫ్ట్, టెస్లా సంస్థలపైనా దాడులు**

**18 అమెరికా కంపెనీలకు ఐఆర్‌జీసీ హెచ్చరిక**

**ఇస్ఫహాన్‌లో బంకర్ బస్టర్ బాంబులతో విరుచుకుపడిన అమెరికా**

**కీలకమైన అణు, రక్షణ కేంద్రాలకు నష్టం**

**భారీ పేలుళ్ల వీడియోను పోస్టు చేసిన ట్రంప్**

**గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు ముమ్మరం**

**దుబాయ్ తీరంలో కువైట్ చమురు నౌకకు మంటలు**



**దుబాయ్ :** హోర్ముజ్ జలసంధిని దాటే నౌకల నుంచి అధికారికంగా చార్జీల వసూలుకు ఇరాన్ సిద్ధమైంది. జలసంధిలో నౌకల రాకపోకల పర్యవేక్షణ, ఫీజులు, అనుమతులు, నిషేధాలు తదితర అంశాలతో ప్రణాళికను సిద్ధం చేసింది. దీనికి ఇరాన్ పార్లమెంటు సెక్యూరిటీ కమిటీ మంగళవారం ఆమోదం తెలిపింది. ఇరాన్ అధికారిక వార్తా సంస్థ ఐఆర్ఐబీ ఈ వివరాలను వెల్లడించింది. ఆ ప్రణాళిక ప్రకారం.. జలసంధి మీదుగా అమెరికా, ఇజ్రాయెల్‌లకు చెందిన నౌకలతోపాటు ఇరాన్‌పై ఏకపక్షంగా ఆంక్షలు విధించిన దేశాల నౌకలపై పూర్తిగా నిషేధం ఉంటుంది. జలసంధిపై ఇరాన్ సార్వభౌమత్వంతోపాటు మరోవైపున ఉన్న ఒమన్ సహకారంతో ఈ ప్రణాళిక అమలు, జలసంధి నిర్వహణ కోసం చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందిస్తుంది. జలసంధిని దాటేందుకు కట్టాల్సిన ఫీజును డాలర్లలో కాకుండా ఇరాన్‌కు చెందిన రియాల్ కరెన్సీలోనే చెల్లించాల్సి ఉంటుంది. అంటే డాలర్ ఆధారిత అమెరికా ఆంక్షలేవీ వర్తించవు. ఒక్కో నౌకపై రూ.19 కోట్ల (20 మిలియన్ డాలర్ల) వరకు ఫీజు వసూలు చేయనుంది. అయితే చమురు నౌకలు, కంటెయినర్ షిప్‌లు, బల్క్ క్యారియర్లకు వేర్వేరుగా ఫీజులు వసూలు చేసే అవకాశం ఉంది. ఇక జలసంధిలో రక్షణ ఏర్పాట్లు, నౌకలకు భద్రత, పర్యావరణ పరమైన ఏర్పాట్లపైనా ఇరాన్ పలు నిబంధనలను రూపొందించింది.

## ఇస్ఫహాన్‌లో తీవ్ర విధ్వంసం..

ఇరాన్‌పై అమెరికా భారీ స్థాయిలో విరుచుకుపడింది. మంగళవారం తెల్లవారుజామున ఇరాన్ అణు, క్షిపణి, ఆయుధ కేంద్రాలకు నిలయమైన ఇస్ఫహాన్ నగరంపై ఒక్కోటీ 900 కిలోలకు పైగా బరువుండే భారీ బంకర్ బస్టర్ బాంబులతో విరుచుకుపడింది. భూగర్భంలోని క్షిపణి, ఆయుధ నిల్వ కేంద్రాలను ధ్వంసం చేసినట్టు ప్రకటించింది. భారీ స్థాయిలో పేలుళ్లతో, మంటలు ఎగిసిపడుతున్న వీడియోను ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్టు చేశారు. మరోవైపు టెహ్రాన్‌లోని కీలక ప్రాంతాలు, మెహ్రాబాద్ విమానాశ్రయం సమీపంలోనూ అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేశాయి. ఇప్పటివరకు ఇరాన్‌లో 11 వేల లక్ష్యాలపై దాడి చేసినట్టు అమెరికా సెంట్రల్ కమాండ్ చీఫ్ జనరల్ డాన్ కెయిన్ ప్రకటించారు.

## కువైట్ చమురు నౌకపై దాడి

సౌదీ అరేబియా, బహ్రెయిన్, ఖతార్, యూఏఈలపై ఇరాన్ దాడులు కొనసాగాయి. దుబాయ్ పోర్టులో ఉన్న కువైట్ చమురు నౌక అల్ సల్మీపై క్షిపణి దాడి జరిగింది. రెండు వందల కోట్ల బ్యారెళ్ల చమురుతో ఉన్న ఆ నౌకలో భారీగా మంటలు చెలరేగాయి. దాని నుంచి చమురు లీక్ కావొచ్చన్న ఆందోళన వ్యక్తమైంది. కానీ చమురు లీక్ కావడం లేదని కువైట్ ప్రకటించింది. దుబాయ్‌లో, సౌదీలోని అల్ కర్జ్ ప్రాంతంలో క్షిపణుల శకలాలు పడి పలు ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఆరుగురు గాయపడ్డారు. ఇక గల్ఫ్‌లో ఇజ్రాయెల్‌కు చెందిన ఒక కంటెయినర్ షిప్‌పై క్షిపణి దాడి చేసినట్టు ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్‌జీసీ) ప్రకటించింది. సెంట్రల్ ఇజ్రాయెల్‌లో జరిగిన క్షిపణి దాడుల్లో 11 మంది గాయపడ్డారు. టెల్ అవీవ్, బ్నేబ్రాక్, పెటా టిక్వా తదితర ప్రాంతాల్లో దాడులు జరిగాయి. తౌఫిక్ దరౌ ఇంజనీరింగ్ రీసెర్చ్, కేన్సర్ మందులు తయారు చేసే ఫార్మాపై దాడులు జరిగాయని ఇరాన్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. ఖెష్మ్ దీవి సమీపంలో కార్గో బోటుపై జరిగిన దాడిలో ఎనిమిది మంది ఇరానీలు మరణించారు. ఇక మహల్లత్ పట్టణంలో నివాస భవనాలపై జరిగిన క్షిపణి దాడిలో 11 మంది మరణించారని ఇస్నా వార్తా సంస్థ తెలిపింది. అమెరికాకు చెందిన మరో ఎంక్యూ-9 డ్రోన్‌ను ఇస్ఫహాన్‌కు సమీపంలో కూల్చివేసినట్టు ఇరాన్ సైన్యం ప్రకటించింది. ఒక్కోటీ సుమారు రూ.280 కోట్లు (30 మిలియన్ డాలర్లు) విలువైన ఈ డ్రోన్లను ఇప్పటివరకు పన్నెండింటిని కూల్చినట్టు తెలిపింది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. లెబనాన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళంలోని ఇండోనేషియాకు చెందిన ముగ్గురు సైనికులు మృతిచెందారు. ఇప్పటివరకు 1,268 మంది ప్రజలు మరణించినట్టు లెబనాన్ ఆరోగ్య శాఖ వెల్లడించింది. యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా మంగళవారం ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. గల్ఫ్ దేశాలపై దాడులు ఆపాలని, దౌత్య పరిష్కారంపై ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

## చమురు ధరల భారం 10.4 లక్షల కోట్లు

పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా చమురు, గ్యాస్ ధరలు పెరిగి ప్రపంచవ్యాప్తంగా పడిన అదనపు భారం సుమారు రూ.10.4 లక్షల కోట్లు (111 బిలియన్ డాలర్లు)గా పర్యావరణ సంస్థ 350డాట్ ఆర్గ్ అంచనా వేసింది. కేవలం నెల రోజుల్లోనే ప్రజలపై ఈ భారం పడిందని, మరోవైపు చమురు సంస్థలు అత్యంత భారీ లాభాలు ఆర్జించాయని పేర్కొంది. ప్రభుత్వాలు అప్పనంగా వచ్చిన ఈ లాభాలపై అదనపు పన్నులు వసూలు చేయాలని విజ్ఞప్తి చేసింది.


## నేటి నుంచి యాపిల్, మైక్రోసాఫ్ట్, టెస్లా సంస్థలపైనా దాడులు: ఐఆర్‌జీసీ

ఇరాన్‌పై అమెరికా దాడులకు ప్రతిగా పశ్చిమాసియాలోని అమెరికన్ సంస్థలన్నింటిపైనా బుధవారం ఉదయం 8 గంటల నుంచి భారీ స్థాయిలో దాడులు చేస్తామని ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ప్రకటించింది. గ్లోబల్ సంస్థలైన డెల్ టెక్నాలజీస్, మైక్రోసాఫ్ట్, హెచ్‌పీ, సిస్కో, ఇంటెల్, ఒరాకిల్, యాపిల్, మెటా, ఐబీఎం, జేపీ మోర్గాన్ చేజ్, జనరల్ ఎలక్ట్రిక్, బోయింగ్ సహా 18 సంస్థల కార్యాలయాలు, ఆస్తులపై క్షిపణులు, డ్రోన్ల దాడులు చేస్తామని హెచ్చరించింది. ఆయా సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు వెంటనే దూరంగా వెళ్లిపోయి ప్రాణాలు కాపాడుకోవాలని సూచించింది. ఈ సంస్థలు, వాటి టెక్ సేవల సాయంతో అమెరికా మిలిటరీ ఇరాన్‌లో దాడులు చేస్తోందని ఆరోపించింది. ఇకపై ఆ సంస్థలన్నీ తమ లక్ష్యాల పరిధిలో ఉంటాయని పేర్కొంది.



# కాంగ్రెసోళ్ళు రాజకీయ రాబందులు

## యుద్ధ ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొంటున్నాం: ప్రధాని మోదీ



**గుజరాత్, మార్చి 31:** పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం ప్రభావం దేశంపై పడకుండా సమర్థంగా ఎదుర్కొంటున్నామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యుద్ధం కారణంగా ఇంధనం ధరలు పెరగకుండా నియంత్రిస్తున్నామని చెప్పారు. మంగళవారం గుజరాత్‌లోని వావ్ థరాద్ జిల్లా నానీ గ్రామంలో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. యుద్ధం కారణంగా ప్రపంచంలోని అన్ని దేశాల్లో ఇంధనం ధరలు పెరగడంతో పాటు ఇతర సమస్యలు ఎదురయ్యాయని తెలిపారు. దేశంలో మాత్రం పెరిగిన ధరల భారాన్నీ కేంద్రమే భరిస్తోందని తెలిపారు. గ్యాస్, చమురుకు కొరత రాకుండా చూస్తోందని పేర్కొన్నారు. అయితే గ్యాస్‌కు, ఆయిల్‌కు కొరత ఉందని తప్పుడు ప్రచారం చేసి, పెట్రోలు బంకుల వద్ద జనం క్యూలు కట్టేలా కాంగ్రెస్ రెచ్చగొడుతోందని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్‌ను రాజకీయ రాబందులు ఉన్న పార్టీ అని విమర్శించారు.

# వారిది అంతర్గత ఒప్పందం

## కేరళలో ఎల్‌డీఎఫ్ గెలవాలని కోరుకుంటున్న ప్రధాని

## శబరిమల బంగారం కుంభకోణంపై మోదీ ఒక్క మాట మాట్లాడరేం?

## కేరళ ఎన్నికల ప్రచార సభల్లో రాహుల్



**కన్నూరు, మార్చి 31:** కేరళలో సీపీఎం, బీజేపీల మధ్య ఒప్పందం కుదిరిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ ఎల్‌డీఎఫ్ గెలవాలని ప్రధాని మోదీ కోరుకుంటున్నారన్నారు. మంగళవారం కన్నూరులో జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) తాజా ఎన్నికల్లో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్), బీజేపీ సంయుక్త కూటమితో పోరాడుతోందని చెప్పారు. యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్న సీపీఎం మాజీ నేతలిద్దరు కూడా రాహుల్ సభలో ఉండడం గమనార్హం. వామపక్ష ఫ్రంట్, బీజేపీ మధ్య అవగాహన కుదిరిందని, రెండు పూర్తి వ్యతిరేక సిద్ధాంతాలు కలిగిన పార్టీల మధ్య ఒప్పందం కుదరడం ఇదే తొలిసారని రాహుల్ అన్నారు. అసలు ఇదెలా సాధ్యమైందో అర్థం కావడం లేదని, ఒక చిక్కుముడిలా ఉందని పేర్కొన్నారు. "ఈ చిక్కుముడికి కొన్ని సమాధానాలు వేదికపైనే ఉన్నాయి. సీపీఎంకు చెందిన ఇద్దరు సీనియర్ నేతలు ఇక్కడ ఉన్నారు. వాళ్లిద్దరూ సీపీఎం, సీఎం తరఫున ప్రచారం చేయకుండా మన వేదికపైన ఎందుకు కూర్చున్నారు?" అని రాహుల్ ప్రశ్నించారు. లెఫ్ట్ ఫ్రంట్ బీజేపీతో భాగస్వామ్యం కుదుర్చుకుందన్నారు. సీపీఎం కూడా కార్పొరేట్ పార్టీలా మారిపోయిందని ఆరోపించారు. ఎక్కడికి వెళ్లినా మతం, ఆలయాలు, దేవుళ్ల గురించి మాట్లాడే ప్రధాని మోదీ.. శబరిమల ఆలయంలో జరిగిన బంగారం కుంభకోణాన్ని ఎందుకు ప్రస్తావించడం లేదని నిలదీశారు. ఈ కుంభకోణంలో సీపీఎం నేతలు కూడా భాగస్వాములు కాబట్టే ఆయన మాట్లాడడంలేదని చెప్పారు. కేరళలో ఈ నెల 9న జరగనున్న ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారన్నారు. "నాపై 36 కేసులు ఉన్నాయి. నా ఇంటిని, లోక్‌సభ సభ్యత్వాన్నీ లాగేసుకున్నారు. నన్ను ఈడీ అధికారులు 55 గంటల పాటు ప్రశ్నించారు" అని చెప్పిన రాహుల్.. కేరళ సీఎంపై ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న అవినీతి కేసులపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేరళలో మహిళల సాధికారత, భద్రత కోసమే ఐదు గ్యారెంటీలను ఎన్నికల హామీగా ప్రకటించినట్లు రాహుల్ చెప్పారు. అనంతరం ఆయన కోజికోడ్ జిల్లాలోని కోయలాండీలో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. కాగా మోదీ సర్కారు ప్రవేశపెట్టిన స్మార్ట్ సిటీస్ పథకంతో ఉపయోగం లేదని రాహుల్ అన్నారు. ఏ నగరాన్నీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయకపోవడమే ఈ పథకం లక్ష్యమని ఆరోపించారు. మోదీ సర్కారు నిజ స్వరూపాన్ని తెలుసుకోవడానికి ఈ పథకమే చక్కని ఉదాహరణని రాహుల్ తన యూట్యూబ్ చానెల్‌లో ధ్వజమెత్తారు.

# ఇక మీకోసం మీరే పోరాడాలి

## కాస్త ధైర్యం తెచ్చుకుని వెళ్లి హోర్ముజ్‌ను స్వాధీనం చేసుకోండి

## ఇకపై మీకోసం మీరు పోరాడాలి

## అమెరికా ఎలాంటి సాయమూ చేయదు

## యూకే సహా యూరప్ దేశాలపై డొనాల్డ్ ట్రంప్ మండిపాటు



**వాషింగ్టన్, మార్చి 31:** ఇరాన్‌పై యుద్ధంలో పాల్గొనడానికి, హోర్ముజ్ జలసంధిని తెరిచేందుకు రావాలన్న విజ్ఞప్తికి నిరాకరించిన నాటో, ఇతర యూరప్ దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి మండిపడ్డారు. కాస్త ధైర్యం తెచ్చుకుని వెళ్లి హోర్ముజ్‌ను తెరవాలని, చమురు తెచ్చుకోవాలని సూచించారు. ఈ మేరకు ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. "ఇరాన్‌పై యుద్ధంలో పాల్గొనడానికి నిరాకరించిన, హోర్ముజ్ జలసంధి మూసివేత కారణంగా జెట్ ఇంధనం అందుకోలేని యూకే వంటి దేశాలకు రెండు సూచనలు. ఒకటి అమెరికా నుంచి చమురు కొనండి. మా వద్ద బోలెడంత చమురు ఉంది. రెండోది ఇప్పటికైనా కాస్త ధైర్యం తెచ్చుకుని వెళ్లి, హోర్ముజ్ జలసంధిని స్వాధీనం చేసుకోండి. మీరు ఇక మీదట మీకోసం మీరు పోరాటం నేర్చుకోవాలి. ఇక మీదట అమెరికా మీకు సహాయం చేయదు. నిజానికి ఇప్పుడు ఇరాన్ పూర్తిగా బలహీనపడింది. అసలైన పని పూర్తయింది. ఇప్పటికైనా వెళ్లి చమురు తెచ్చుకోండి" అని ట్రంప్ స్పష్టం చేశారు. ఇక మిలిటరీ సరఫరాలతో ఇజ్రాయెల్‌కు వెళుతున్న అమెరికా సైనిక విమానాలను ఫ్రాన్స్ గగనతలం మీదుగా ప్ర యాణించేందుకు అనుమతివ్వలేదని మండిపడ్డారు. తమకు ఫ్రాన్స్ ఏమాత్రం సహకరించడం లేదని, ఈ విషయాన్ని గుర్తు పెట్టుకుంటామని వ్యాఖ్యానించారు. కాగా, తాము ఇరాన్‌లో ఎక్కువ కాలం ఉండబోమని ట్రంప్ న్యూయార్క్ టైమ్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇరాన్ మిలిటరీ సామర్థ్యాలను దాదాపుగా నాశనం చేశామని, ఇంకా కొంత పని మిగిలి ఉంద న్నారు. ఇరాన్ పార్లమెంటు స్పీకర్ బఘర్ గలీబఫ్ సహా కీలక నేతలతో సంప్రదింపులు జరుపుతున్నామని.. వారు అమెరికాతో కలిసి పనిచేస్తారా అన్నది తేలాల్సి ఉందని, దీనిపై ఒక వారంలో స్పష్టత వస్తుందని చెప్పారు. కాగా, ట్రంప్ చర్యల కారణంగానే హోర్ముజ్ నుంచి కొన్ని నౌకలైనా బయటికి వస్తున్నాయని.. ప్రపంచ దేశాలుకూడా ముందుకొచ్చి బాధ్య త తీసుకోవాలని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ పేర్కొన్నారు. ట్రంప్ షరతుల మేరకే ఘర్షణలకు ముగింపు ఉంటుందన్నారు. ఇరాన్‌కు వివేకముంటే ఒప్పందానికి రావాలని.. లేకుంటే తాము బాంబులతో చర్చలు చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇరాన్‌పై దాడుల విషయంలో సహకరించని నాటో దేశాల విషయంలో.. యుద్ధం తర్వాత ట్రంప్ కీలక నిర్ణయం తీసుకోనున్నట్టు ప్రకటించారు.

# బెంగాలీలను బీజేపీ అవమానం చేస్తోంది

## నా ముఖం చూసి మాత్రమే ఓటేయండి

## సెంటిమెంట్ మాటలతో మమత ప్రచారం

**కోల్‌కతా :** భారతీయ జనతా పార్టీ పై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. బీజేపీని 'అనాగరిక' పార్టీగా అభివర్ణించారు. దేశంలోని బెంగాలీ మాట్లాడే వలస కార్మికులను టార్గెట్ చేస్తున్నారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వారిని వేధింపులు, అవమానాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బాంకురాలో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మమతా బెనర్జీ ప్రసంగించారు. టీఎంసీ అభ్యర్థులు ఎవరనేది కాకుండా తన నాయకత్వాన్ని మాత్రమే చూడాలని ఈ సందర్భంగా ఓటర్లను మమతాబెనర్జీ కోరారు. 294 నియోజకవర్గాల్లోనే తననే అభ్యర్థిగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాలో అవకతలను ప్రధానంగా ఆమె తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ, ఒకేరోజు 30,000 అప్లికేషన్లు దాఖలైనట్టు పార్టీ నేత అభిషేక్ బెనర్జీ వద్ద సమాచారం ఉందని తెలిపారు. బెంగాల్ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేందుకు బిహార్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఓటర్లను బీజేపీ దిగుమతి చేసుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తోందని ఆరోపించారు. 'బిహార్‌లో చేసినట్టుగానే రైల్వేలను ఉపయోగించుకుని బయట ప్రాంతాల నుంచి ఓటర్లను రప్పించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది' అని అన్నారు. భారత ఎన్నికల కమిషన్‌పై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ చెప్పినట్టు ఈసీఐ నడుచుకుంటోందని, బీజేపీ-ఈసీ కలిసి ప్రజాస్వామిక, రాజ్యాంగ హక్కులను ఊడలాక్కుంటాయని ఆరోపించారు. ఓటర్ల లిస్ట్‌లో కొందరిని టా÷-గ్గ÷ట్ చేసి తొలగించడం, మరికొందరిని జాబితాలో చేర్చడం జరుగుతోందన్నారు. తప్పుడు ఫారం-6 అప్లికేషన్లతో బీహార్ ఓటర్ల జాబితాలో చేరేందుకు ప్రయత్నించిన పలువురు బీజేపీ కార్యకర్తలు పట్టుబడినట్టు చెప్పారు. ఇది కేవలం ఓటర్ల హైజాకింగ్ కిందకే వస్తుందన్నారు. చట్టబద్ధత కలిగిన 60 లక్షల అప్లికేషన్లు ఇప్పటికే పెండింగ్‌లోనే ఉన్నాయని అన్నారు. బల్క్ ఎంట్రీలను మాత్రం ఫాస్ట్ ట్రాక్ చేస్తున్నారని అన్నారు. ఇదెంతమాత్రం రొటీన్ పక్రియ కాదని, స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించడంపై జరుగుతున్న దాడి అని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే బెంగాల్‌లో మాంసాహారంపై నిషేధం విధిస్తుందని, దొడ్డిదారిన ఎన్ఆర్‌సీ తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. సాంస్కృతిక ఆంక్షలు, వివాదాస్పద విధానాలు అవలంబిస్తోందని అన్నారు.

# బీసీల ఊసే లేకుండా నిరాశగా ముగిసిన అసెంబ్లీ సమావేశాలు

**బీసీ సబ్ ప్లాన్, బడ్జెట్ పెంపు, ఫీ జుల రియంబర్స్మెంట్ పై చర్చేది**

**బీసీలకు ఇచ్చిన హామీలను అ మలులో ప్రభుత్వం విఫలం**

**బీసీ వ్యతిరేక వైఖరి విడనాడక పోతే కాంగ్రెస్ కు గత ప్రభుత్వగతే**

**బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి**



**ప్రజా దీవెన, హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముచ్చటగా మూడోసారి జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశా లలో బీసీల డిమాండ్లను చర్చించ కుండా బీసీలకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వం సరిదిద్దకుండా తాజా అసెంబ్లీ సమావేశాలు బీసీ లను తీవ్ర నిరాశ మిగిల్చాయని బీ సీ జే ఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాదులోని బీసీ జేఏసీ రాష్ట్ర కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన మీడియా సమావే శంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ మా ట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే మహాత్మా జ్యోతిబాపూలే పేరుతో బీసీ సబ్ ప్లాన్ చట్టాన్ని తీ సుకొస్తామని, బీసీల బడ్జెట్ ప్రతి ఆ ర్థిక సంవత్సరం 20 వేల కోట్లు కేటా యించి, ఐదు సంవత్సరాల కాలం లో లక్ష కోట్లు కేటాయిస్తామని, ర్యాంకుతో నిమిత్తం లేకుండా పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాల ని, బకాయిలను చెల్లిస్తామని హా మీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన త ర్వాత, ఇప్పుడు మాట మారు-స్తుం దని ఆయన ఆరోపించారు. గత రెండు సంవత్సరాల కాలంలో బీసీల సంక్షేమానికి కేవలం 9200 కోట్లు, 11400వేల కోట్లు కేటాయిం చి, ఈ రెండు సంవత్సరాలుగాను కేవలం 6000 కోట్లు మాత్రమే ఖ ర్చు చేసిందని, మూడు బడ్జెట్ లు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన, బీసీ సబ్ ప్లాన్ పై అసెంబ్లీలో కనీసం చర్చ కూడా పెట్టకపోవడం చాలా దారు ణమన్నారు. ఫీజుల రియంబర్స్మెం ట్ నిధులు రాక బీసీ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్ర భుత్వంలో కనీసం స్పందనలేదని, విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తామ ని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభు త్వం ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ఫీజుల బకాయిలు చెల్లించకుండా పేద విద్యార్థుల ఉ సురు తీసుకుంటుందని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం సూక్ష్మ, చిన్న మ ధ్యతరహా పరిశ్రమల ఏర్పాటు కో సం ఎస్సీ ఎస్టీ వికలాంగుల కోసం 50 శాతం రిజర్వేషన్లు, అదనంగా జనరల్ మహిళలకు కూడా 20 శా తం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ లో చట్టం చేసి జీవో నెంబర్ 6 ను విడుదల చేసిందని, ఈ రిజర్వేషన్ల కేటాయింపులో బీసీలను విస్మరిం చడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. బీసీల ఆకాం క్షల నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభు త్వానికి మాటల్లో ఉన్న చిత్తశుద్ధి చేతల్లో లేదని, బీసీలకు అడుగడుగునా అన్యాయం చేస్తూ బీసీల అ భివృద్ధికి పాటుపడుతున్నాననీ ప్ర భుత్వం చెప్పుకోవడం సిగ్గుచేట న్నారు. బీసీల అభివృద్ధిపై రాష్ట్ర ప్ర భుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉ న్న తక్షణమే బీసీ సబ్ ప్లాన్ చట్ట బద్ధత కోసం మంత్రివర్గ ఉప సం ఘాన్ని నియమించాలని, బీసీల సంక్షేమ బడ్జెట్ ను 20000 కోట్లకు పెంచాలని, గత నాలుగు సంవత్స రాలుగా పెండింగ్లో ఉన్న 7500 కో ట్ల ఫీజుల రియంబర్స్ మెంట్ బ కాయిలను విడుదల చేయాలని ఆ యన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏప్రిల్ నెల మొత్తం బీ సీ ఉద్యమాల మాసంగా మారుస్తామని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చ రించారు. ఈ సమావేశంలో బీసీ జే ఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ సం క్షే మ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అ ధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ము ది రాజ్, వడ్డెర సంఘం జాతీయ అ ధ్యక్షులు పిట్ల శ్రీధర్, బీసీ జేఏసీ క న్వీనర్ జాజుల లింగం గౌడ్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్, బీసీ వి ద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లేపల్లి స్వా మి గౌడ్, ఉదయ్ నేత, కొప్పుల చందు గౌడ్, వడ్డె రాజు, వేణు, అ నంతోజు బ్రహ్మచారి, వల్లబోజు న రసింహా చారి, మహేష్ మేరు, జా జుల భాస్కర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, రాజు పాల్గొ న్నారు.

# మహాలక్ష్మి స్కీం పై మహిళలకు అవగాహన కల్పించాలి: కుసుమ



**ప్రజా దీవెన, కోదాడ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహాలక్ష్మి స్కీం పై మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కోదాడ మున్సిపల్ చైర్పర్సన్ కర్నేని కుసుమ వెంకటరత్నం వైస్ చైర్మన్ దేవరపల్లి నాగమల్లేశ్వరి డిపో మేనేజర్ శ్రీనివాస్ అన్నారు మంగళవారం పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్ష్మి స్కీంమహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా ప్రయాణికులను సాల్వలతో ఘనంగా సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి స్కీమును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ప్రయాణించటం వలన ఏపీఎస్ఆర్టీసీ సంస్థకు పదివేల 12 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని తెలిపాడు రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి స్కీం ప్రవేశపెట్టిన నాటి నుండి 290 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ప్రయాణించారని తెలిపారు ఈ స్కీమును ప్రతి మహిళ సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ సమస్త అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు అనంతరం ముఖ్య అతిథులను ఆర్టీసీ డిఎం శ్రీనివాస్ సన్మానించారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షేక్ నెహనాజ్ కోదాడ డిపో అసిస్టెంట్ మేనేజర్ నాగేశ్రీ, కాంగ్రెస్ నాయకులు ఎస్కే బాగ్దాద్, ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# అంబటిగురువయ్య పదవవర్ధంతి సందర్భంగా "గురువయ్యా నాన్నా" పాట విడుదల



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్ల గొండకు చెందిన ప్రముఖ కవి, తె లంగాణ ఉద్యమగాయకుడు అం బటి వెంకన్న తన తండ్రి గురువ య్యని స్మరించుకుంటూ గురువ య్య పదవ వర్ధంతి సందర్భంగా బుధవారం "గురువయ్యా నాన్న" అనే పాటను విడుదల చేశారు. ప్ర ముఖ విమర్శకులు, తెలంగాణ చ రిత్రకారుడు సుంకిరెడ్డి నారాయణ రెడ్డి చేతుల మీదుగా ఖఎఫ్ఖ ంశీఅస్త్రం అని యూట్యూబ్ ఛానల్ లో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాల నీ, సంసారం అనే బండిని లాగడం లో వాళ్లు చేసే కృషి అనితర సాధ్య మైనదని అన్నారు అట్లాంటి కు టుంబంలో కుటుంబ పెద్దగా వ్యవ హరించే తండ్రి చనిపోవడం అత్యం త బాధాకరమైన అంశం అంబటి వెంకన్న తండ్రి అంబటి గురువ య్య ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్ గా అ టెండర్ గా తన జీవితాన్ని ప్రారం భించి దాదాపు 36 సంవత్సరాలు తన సేవలు వివిధ పాఠశాలల్లోనూ మండల ఆఫీసులను జిల్లా పరిష త్ లోను పనిచేసే తన సేవలు అం దించినాడు గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా తన అటెండర్ ఉద్యో గాన్ని చేస్తూనే అటు వ్యవసాయా న్ని ఇటు కులవృత్తి అయిన చేప లు పట్టడం వంటి అనేక విషయాల లో ఆయన నిరంతరం శ్రమిస్తూ ఉండేవాడు తనకు ముగ్గురు కొ డుకులు ఒక బిడ్డ వాళ్లను చదివిం చడంలోనూ వాళ్ళ పెళ్లిళ్లు చేయ డంలోనూ ఎంతో తన జీవితాన్ని దార పోసినటువంటి వ్యక్తి అంబటి గురవయ్య పెద్ద కొడుకు అయినా అంబటి వెంకన్న ఉ న్నత విద్యావం తుడై తెలంగాణ ఉద్యమంలో కవి త్వము పాటలు రాసి ప్రత్యక్ష ఉద్య మంలోనూ క్రియాశీలకంగా పని చే సిన ఉద్యమ కవి గాయకుడు మ ట్టి వెంకన్న 2016 లో తన తండ్రి చ నిపోయినప్పుడు ఆయన దుఃఖం లో ఆ కుటుంబం అత్యంత విషా దంలో మునిగినటువంటి సంద ర్భాన్ని చూసిన ఆ తర్వాత అం బటి వెంకన్న తన తండ్రిని స్మరిస్తూ నాన్నే నా చిరునామా అనే దీర్ఘ కవితను వెలువరించడం జరిగింద న్నారు. తండ్రితో తనకున్న అనుబంధాన్ని ఆ తర్వాత జరిగినటువంటి సంఘ టన ప్రతిదీ ఆయన చాలా అద్భు తంగా కవిత్వం చేసిందని, ఈ మ ధ్యకాలంలో అది పునర్ముద్రణ కూ డా వేసే అవకాశం ఉన్నదని, ఏదే మైనా ఈ పాటతో అంబటి గురు వయ్య ఆత్మ సంతృప్తిగా ఉ ంటుం దని ఆశిస్తున్నానన్నారు. తెలంగాణ జీవభాషలో కవిత్వాన్ని పండిస్తు న్న ప్రముఖ తెలంగాణ జీ వకవి మునాసు వెంకట్ మాట్లాడు తూ ముఖ్యంగా నాన్న తన పిల్ల ల కు జన్మనివ్వడమే కాకుండా వారి ఆలనా పాలనా చూడడంలోనూ, వాళ్ళు అడిగింది ఇవ్వడంలోనూ కొత్త విషయాలు నేర్పించడంలో నూ తండ్రిని మించిన గురువు లే డని రుజువు చేస్తాడన్నారు. ఆ వి షయాన్ని అంబటి వెంకన్న ఈ పా ట ద్వారా అద్భుతంగా చెప్పడం జ రిగిందన్నారు. తండ్రిని తొలి గురు వుగా ప్రకటిస్తూ "గురువయ్యా నా న్న - గుండె బలమయ్యా నాన్న గు రువయ్యా నాన్న - నిండు చెరువ య్యా నాన్నా" అంటూ ఆ బ్రహ్మను మించిన గొప్ప వ్యక్తిగా అంబటి వెం కన్న నాన్నకు సముచితమైన స్థా నాన్ని కల్పించి పాటను రాయడం జరిగింది. ఈ పాటలో తండ్రి తన పిల్లలను చూసే విధానం, తండ్రి తను ఎన్ని కష్టాలు ఉన్నా ఆ కష్టాన్ని కనపడనీయకుండా పిల్లల కళ్ళల్లో సంతోషాన్ని నింపడం కో సం అనునిత్యం ఆయన ఆరాటం, తండ్రిగా తన బాధ్యత ఎట్లా ఉం ట ది అనే విషయాన్ని చెప్పడం జరి గిందని చెప్పారు. అదే కాకుండా తండ్రి మరణానం తరం ఆస్తులను వెలునామాగా కో రుకుంటారు కానీ అంబటి వెంకన్న తన పాటలో నాన్న అనే పదమే త నకు వీలునామాగా, నాన్నే తన చి రునామాగా చెప్పడం జరిగిందన్నా రు. అంబటి వెంకన్న గతంలో "నా న్నే నా చిరునామా" అంటూ అ ద్భుతమైన దీర్ఘ కవితను విడుదల చేశాడనీ అన్నాడు. అదేవిధంగా అంబటి గురువయ్య మనవరాలు, వెంకన్న చిన్న బిడ్డ ప్రస్తుతం జే ఎన్టీయూలో ఎంటెక్ చేస్తున్న అం బటి వేకువ తన తాతగారి చి త్రాలకు ఏఐ ద్వారా జీవం పోసి ఈ వీ డియోని చాలా అద్భుతంగా దృ శ్యమానం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కవి ఉపన్యాస కులు వెల్దండి శ్రీధర్ ఇతర కవులు, కళాకారులతో పాటు కుల సం ఘా ల నాయకులు గుండు వెంక టే శ్వ ర్లు, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మానవహక్కుల కమిషన్ కీలక నిర్ణయం

## సుమోటోగా రెండు ఆందోళనకర ఘటనలు

**ప్రజా దీవెన, హైదరాబాద్:** తెలం గాణ రాష్ట్రంలో మానవ హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించే టీ జీహెచ్ఆర్సీ మరోసారి చురుకైన చ ర్యలకు సిద్ధమవుతోంది. భవిష్య త్తులో మరింత బాధ్యతాయుత మైన సమాజాన్ని నిర్మించాలనే ల క్ష్యంతో రెండు ఆందోళనకర ఘ ట నలను స్వయంగా (SUO-MOTU) స్వీకరించింది. బుధవారం తెలం గాణ మానవ హక్కుల సంఘం చై ర్ పర్సన్ డా. జస్టిస్ షమీమ్ అ ఖ్త ర్ నాయకత్వంలో కమిషన్ ఈ ని ర్ణయం తీసుకుంది. వార్త ప్రసార మాధ్యమాల ద్వారా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనలు సమాజం లోని విలువలు, భద్రతా వ్యవస్థ ల పై కీలక ప్రశ్నలను లేవనెత్తుతున్న సందర్భంలో హెచ్ ఆర్ సీ ఈ కీలక నిర్ణయం తీసుకోవడం గమనార్హం. కమిషన్ వెల్లడించిన వివరాల ప్ర కారం మొదటి ఘటనలో ఖమ్మం జిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన వృద్ధ దంపతులు---82 ఏళ్ల భూక్య బిక్య(82), ఏళ్ల హంపిలి (79) త మ సంతానమే తమను నిర్లక్ష్యం చే యబోతున్న పరిస్థితి వెలుగులోకి వచ్చింది. "అమ్మానాన్నలు అంత చేదయ్యారా..?" అనే హృదయ వి దారక కథనం సమాజాన్ని ఆలో చ నలో పడేసేలా మారిన నేపథ్యంలో వృద్ధుల సంరక్షణపై కొత్త చర్చలకు ఇది నాంది పలకింది. ఇక రెండవ ఘటనలో యాదాద్రి భువనగిరి జిల్లాలో నాలుగేళ్ల చి న్నారి వీధి కుక్కల దాడికి గురై ఒక కన్ను కోల్పోయే విషాదం చోటుచే సుకున్న విషయం తెలిసిందే. ఈ సంఘటన ప్రజల భద్రతపై తీవ్ర మై న సందేహాలను రేకెత్తించడంతో పా టు, పట్టణాలలో జంతు నియంత్ర ణ వ్యవస్థలపై కఠిన చర్యలు అవ సరమని భావించి హెచ్ఆర్ సీ సీరి యస్ గా తీసుకుంది. ఈ రెండు ఘటనలకు సంబంధిత జిల్లా కలెక్టర్ల ద్వారా సమగ్ర నివే దికలు కోరుతూ బాధితుల పున రావాసం, అధికారుల చర్యలు, భ విష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తీసుకో బోయే నివారణ చర్యలు తదితర వివరంగా సమర్పించాల్సి ఉ ంటుం దని కమిషన్ ఆదేశాలు జారీ చేసిం ది. 27 ఏప్రిల్ 2026 నాటికి ఈ నివేది కలు అందించాల్సి ఉంటుందని, దాంతో అప్పటికి ఈ కేసులు మరిం త కీలక మలుపు తిప్పనున్నాయని, ఈ చర్యలు కేవలం విచారణతో ముగియకుండా, సమాజంలో బా ధ్యత, మానవత్వం, భద్రతలను మరింత బలపరిచే దిశగా మార్పు లకు దారితీయనున్నాయని కమి షన్ అధికారులు భావిస్తున్నారు.

# శాలిగౌరారం ఎస్ఐ సైదులుకు సన్మానం



**శాలిగౌరారం, మార్చి 30:** మండలంలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ అవగాహన కల్పిస్తున్న జిల్లా ఉత్తమ అవార్డు అందుకున్న శాలిగౌరారం పోలీస్ స్టేషన్ ఎస్ ఐ సైదులును జాతీయ మానవ హక్కుల మండలి ఉమ్మడి నల్లగొండ జిల్లాకమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమం లో వీపూరి పరాంకుశం, జిట్టబోయిన మహేష్, బల్లెం నవనీత, సిరుపంగి రఘు, తుల వెంకటేశ్వర్లు, స్టేషన్ పోలీస్ సిబ్బంది సన్మానించారు.

# అడ్లూర్‌లో కోతుల నివారణకు ఐరన్ బోన్ల ఏర్పాటు



**శాలిగౌరం:** నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామంలో కోతుల బెడద వలన ప్రజలు నిత్యం అనేక ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని వందల సంఖ్యలో ఉన్న కోతులు నిత్యం ప్రజల ఇండ్ల మీద నుంచి స్వైర్య విహారం చేస్తూ వాటికి దొరికిన వస్తువులన్నిటినీ ఆగం చేస్తూ ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. వీధుల్లో కూడా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఈ నేపథ్యం లో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులతో స్పందించిన గ్రామ సర్పంచ్ కట్ట లక్ష్మీ-వెంకట్ రెడ్డి కోతులను బంధించి అడవికి తరలించేందుకు "ఐరన్ బోను" ను తెప్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని వందల సంఖ్యలో కోతులు ప్రజలను ఇబ్బందులు పెట్టే విషయం మా దృష్టికి వచ్చిందని దానితో "ఐరన్ బోను" ను తెప్పించామని తద్వారా కోతులను బంధించి అడవులకు తరలించడం ద్వారా ప్రజలకు, వారు పండించే పంటలకు రక్షణ కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చింత నరేందర్, దొనకొండ అంజయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి..



**శాలిగౌరారం, మార్చి 31:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి చక్కని విద్యను బోధించాలని డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం శాలిగౌరారం లోని కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాలను అయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి అయన పాఠశాలలోని పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తరగతి గదులను, కంప్యూటర్ గదులను, వాష్ రూమ్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. విద్యార్థులు బాగా చదువుకొని ప్రతిభావంతులు కావాలని ఆకాక్షించారు. అనంతరం అడ్లూరు గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ కూలీలకు సంబంధించిన అనేక సమస్యలను సర్పంచ్ తో కలిసి పరిష్కరించారు. ఉపాధి హామీ క్యాష్ బుక్ ను, ఇతర రికార్డులను అప్డేట్ చేయాలని సూచించారు. పారిశుధ్య కార్మికులకు వారం రోజులకు షెడ్యూల్ తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి, కెజిబివి ఇంచార్జ్ ఎస్ ఓ యంగలి నాగరాణి, సర్పంచ్ కట్ట లక్ష్మి- వెంకటరెడ్డి, లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి చింత నరేందర్, ఉపాధి హామీ సిబ్బంది, పాల్గొన్నారు.

# అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

**ప్రయాణికులను సురక్షిత గమ్యం చేర్చడం డ్రైవర్ బాధ్యత.**

**కె నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**



అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా ఈరోజు సూర్యాపేట ట్రాఫిక్ పోలీసులు సూర్యాపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణం కొత్త బస్టాండ్ నుండి కుడకుడ వెళ్లి రోడ్డు నందు స్థానిక ప్రజలకు, ఆటో డ్రైవర్లకు, టాక్సీ డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ రహదారి నియమాలు పాటిస్తూ ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ప్రతి ప్రయాణం సురక్షితంగా గమ్యం చేరాలని, డ్రైవర్ బాధ్యతగా ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చాలని అన్నారు. వాహనాలు నడుపుతున్న సమయంలో రోడ్డుపై ఉన్న పరిస్థితులను అంచనా వేస్తూ, కాలినడకన వెల్లు వారిని గమనిస్తూ ముందుకు సాగాలని సూచించారు. టాక్సీ, ఆటో డ్రైవర్లు చక్కని యూనిఫామ్ ధరించాలని, వాహనానికి సంబంధించి అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని, డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చోబెట్టి రవాణా చేయకూడదని తెలిపారు. డ్రైవర్ సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే రోడ్డుపై ఉన్న పరిస్థితులను అంచనా వేయలేక ప్రమాదాల బారిన పడతారని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని జైలుకు పంపడం, వాహనాలు సీజ్ చేయడం జరుగుతుంది, ఏప్రిల్ 1వ తేదీ నుండి నిబంధనలు పటిష్టంగా అమలు చేస్తామని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే వాహనం సీజ్ చేసి కేసు నమోదు చేసి కోర్టుకు పంపడం జరుగుతుందని అన్నారు, వాహనం నడుపుతున్న వ్యక్తికి జైలు శిక్ష జరిమానాలు తప్పవని హెచ్చరించారు. సెల్ ఫోన్ నడుపుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చోబెట్టవద్దని సూచించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ తప్పకుండా ధరించాలని కోరారు. కార్లు పెద్ద వాహనాల్లో ప్రయాణం చేసే సమయంలో సీట్ బెల్ట్ పెట్టుకోవడం సురక్షితం, నిదానంగా వాహనాలను నడుపుతూ ప్రతి ఒక్కరు సురక్షితంగా గమ్యం చేరాలని సంతోషంగా జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, పట్టణ ఎస్ఐ లు ఏడుకొండలు, ఐలయ్య, స్థానిక పౌరులు ఆటో డ్రైవర్లు టాక్సీ డ్రైవర్లు పాల్గొన్నారు.

# స్వామి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికలుతో ప్రముఖులకు ఆహ్వానం





**ప్రజాదీవన, కోదాడ:** మండల పరిధిలోని గణపవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ వరవర రంగనాయక స్వామి వారి కల్యాణ మహోత్సవం ఏప్రిల్ 2వ తారీఖున అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని స్వామివారి కల్యాణానికి రావలసినదిగా గ్రామ ప్రముఖులు ఇరిగేషన్ ఏ ఈ ఈ, బల్గూరి దుర్గయ్య, వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి దుగ్గి శేషగిరి లకు దేవాలయ చైర్మన్ ఇర్లా వరహాల రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికలను అందజేశారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గణపవరం గ్రామంలో ఏప్రిల్ రెండవ తారీకు జరిగే శ్రీ వరవర రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవానికి తప్పక రావాల్సిందిగా కోరారు ఆయన వెంట కాసాని శ్రీను రామచంద్రయ్య సాధు రాధాకృష్ణ తదితరులు ఉన్నారు

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞానసుందర్‌కు ఘన సన్మానం



**ప్రజా దీవెన, సూర్యాపేట టౌన్:** తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన అన్నెపర్తి జ్ఞాన సుందర్ ను మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొల్లెద్దు వినయ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించా రు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని రైతు బజా ర్ సెంటర్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఆయనను గజమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా జ్ఞాన సుందర్ నాలుగోసారి ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంగరక్క సంజయ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చందా దాసు, సలహాదారులు రాజారామ్, నీరుడు శ్రీనివాస్, బోప్పని శ్రీకాంత్, సల్వాది మల్లయ్య, బోల్లెద్దు జీవరత్నం, వల్లమల్ల ప్రకాష్, భార్గవ్, ఏసుదాసు, గాలి వికాస్, గుగులోతు రవి తదితరులు పాల్గొన్నారు.

# నానో ఎరువులతో సుస్థిర వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి

## నల్లగొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్







**ప్రజా దీవెన, తిప్పర్తి:** నానో ఎరువుల ద్వారా సుస్థిర వ్యవసాయం వైపు రైతులను ప్రోత్స హించాలని జిల్లా కలెక్టర్ బి .చం ద్రశేఖర్ వ్యవసాయ అధికారు లకు సూచించారు. మంగళవారం ఆయన తిప్పర్తి మండలం దుప్పల పల్లి రైతు వేదికలో వ్యవసాయ అధికారులకుద్దేశించి నానో ఎరువుల వినియోగం ద్వారా సుస్థిర వ్యయవసాయాన్ని ప్రోత్సహించడంపై నిర్వహించిన సాంకేతిక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని ,డ్రోన్ సాంకేతికత ద్వారా నానో యూరియాను సమర్థవంతంగా ఉపయోగించి పంట దిగుబడులను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2026 వానాకాలం సాగుకు రైతులను ముందునుండే సన్నద్ధం చేయాలన్నారు. రైతులు సన్న రకం వరి పండించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. వానకాలం సీజన్‌లో వ్యవసాయ యంత్రాల వినియోగాన్ని పెంచేందుకు ముందుగానే ప్రణాళిక రూపొందించాలని సూచించారు. పంట మార్పిడి పద్ధతులను రైతులకు వివరించి వేరుశనగ, పెసలు మినుములు వంటి పంటలను ప్రోత్సహించాలని చెప్పారు. అదేవిధంగా రైతులను ఉద్యాన పంటల వైపు మళ్లించి స్వీట్ ఆరెంజ్, మలబార్ వంటి అధిక ఆదాయం ఇచ్చే పంటలను సాగు చేయించాలన్నారు . రైతులు పత్తి సాగుపై దృష్టి పెట్టేలా చూడాలని, నకిలీ పత్తి విత్తనాలు కొని మోసపోకుండా ఒరిజినల్ విత్తనాలు మాత్రమే రైతులకు అందేలా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కేసులు నమోదు చేసి రైతులకు ఇబ్బందికలగకుండా చూడాలన్నారు. అలాగే జిల్లాకు కేటాయించిన సుమారు 10 వేల సాయిల్ హెల్త్ కార్డులు త్వరితగతిన రైతులకు అందజేయాలని, భూమి ఆరోగ్యాన్ని మెరుగుపరచే చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు సాంప్రదాయ పద్ధతులతో పాటు, ఆర్గానిక్ సాగు వైపు మళ్లి అధిక ఆదాయం పొందేలా వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అ ధికారి శ్రవణ్, జిల్లా ఉద్యాన శాఖ డిడి సుభాషిణి, తిప్పర్తి మండల ఏఈ ఓ సన్నీ రాజ్, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# మహానీయుల స్ఫూర్తితోనే ఘనంగా జయంతి ఉత్సవాలు

**నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**





**ప్రజా దీవెన, నల్లగొండ:** మహనీయుల జయంతి ఉత్సవాలను వారి స్ఫూర్తితో ఘనంగా ని ర్వహించుకునేందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. ఏప్రిల్ నెలలో నిర్వహించుకోనున్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిబాపూలే, డా క్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయం తు ల నేపథ్యంలో ఏర్పాట్ల చేయమై మంగళవారం ఉదయాదిత్య భవ న్లో వివిధ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన ముందస్తు సమావే శంలో ఆయన మాట్లాడుతూ మ హనీయుల జయంతి సందర్భంగా వారిని ఆదర్శంగా తీసుకొని ఆయా వర్గాల అభివృద్ధి ,సంక్షేమానికి కృషి చేయాల్సిన అవసరం ఉంద ని అన్నారు. ఆయా వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి, అంబేద్కర్ జయంతి లాంటి ఉత్సవాలను గ్రామస్థాయి నుండి మొదలుకొని జిల్లా స్థాయి వరకు నిర్వహించేందుకు సర్క్యులర్ జారీ చేస్తామని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటామని, విద్యార్థులకు మహనీయుల చరిత్రను తెలియజేసేలా సందేశాలు ఏర్పాటు చేస్తామని, మహనీయుల జయంతి వేడుకల రోజున వివిధ పథకాల కింద లబ్ధిదారులకు వాటి ఫలితాలను ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అవసరమైతే ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసే విషయం ఆలోచిస్తామన్నారు. అంతకు ముందు ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, బిఆర్ అంబేద్కర్, జ్యోతిబాపూలే జయంతుల సందర్భంగా గ్రామస్థాయి మొదలుకొని జిల్లా స్థాయి వరకు కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లా స్థాయిలో నిర్వహించే కార్యక్రమాలకు జిల్లా అధికారులందరూ హాజరయ్యేలా చూడాలని, జయంతుల సందర్భంగా లబ్ధిదారులకు చెక్కులు ఇతర ఆస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని కోరారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదన కలెక్టర్ కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పి రమేష్, సాంఘిక సంక్షేమ డిడి శశికళ, గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ్, జెడ్పి సీఈఓ ప్రేమకరణ్ రెడ్డి హాజరు కాగా, విశ్రాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, సంఘాల ప్రతినిధులు మాట్లాడారు.

# విద్యార్థులకు సామాజిక బాధ్యత అవసరం

**ఎంజియూఎన్ఎస్ఎస్ కోఆర్డినే టర్ డా మారం వెంకట రమణారె డ్డి**







**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్స్ జాతీయ సేవా పథకం యూనిట్ -1 ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిగూడెంలో వేసవికాలం ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా మారం వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక బాధ్యతను కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు విజ్ఞానం సంపాదించడంతోపాటు సామాజిక బాధ్యతను కలిగి ఉన్నప్పుడే దేశం అభివృద్ధి పదంలో నడుస్తుందన్నారు. సామాజిక స్పృహ కలిగిన యువత సమాజంలోని రుగ్మతలను రూపుమాపడంతో పాటు చైతన్యవంతమైన సమాజానికి ప్రత్యేకలుగా నిలుస్తారన్నారు. జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో పాల్గొనే విద్యార్థులు గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత నీటి కాలుష్యము, వ్యక్తిగత పరిశు భ్ర త సామాజిక రుగ్మతలు మొదలైన అంశాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ ప్రియ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ హిమజా మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన వ్యక్తిత్వము అవసరమని సూచించారు. చిన్న చిన్న విషయాలకు మానసిక ఒత్తిడికి గురి కావద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా హిస్టరీ అండ్ టూరిజం అర్జంట్ ప్రొఫెసర్ డాక్టర్ విజయబాబు జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ మహమ్మద్ షరీఫ్ డాక్టర్ మ్యాథరి ఆనంద్ ఇతర అధ్యాపకులు డాక్టర్ అనిత కుమారి డాక్టర్ రామకృష్ణ డాక్టర్ సత్యనారాయణ రెడ్డి డాక్టర్స్ కాసాని శ్రీనివాస్ వివేక్ అనిల్ కుమార్, ప్రకాష్, ఎల్లారెడ్డిగూడెం గ్రామ వార్డు మెంబర్ మేడి వాసుదేవ్ ఆర్ట్స్ కళాశాల యూనిట్ వన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పంజాబ్ బోణీ

## కూపర్..సూపర్

### 3 వికెట్లతో గుజరాత్ ఓటమి

ముల్లన్‌పూర్: పూర్తి ఏకపక్షంగా సాగుతున్న ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్-గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ అభిమానులకు మజా అందించింది. బ్యాటర్లు విఫలమైన చోట టైటాన్స్ బౌలర్లు కాస్త పోరాడినా.. ఐపీఎల్ అరంగేట్ర బ్యాటర్ కూపర్ కానొలి (44 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 72 నాటౌట్) అజేయ ఆటతీరుతో పంజాబ్‌ను ఆదుకున్నాడు. దీంతో మంగళవారం జరిగిన ఈ పోరులో పంజాబ్ 3 వికెట్ల తేడాతో గెలిచింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 162 పరుగులు చేసింది. కెప్టెన్ గిల్ (39), బట్లర్ (38), ఫిలిప్స్ (25) మాత్రమే రాణించారు. వైశాక్‌కు మూడు, చాహల్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో పంజాబ్ 19.1 ఓవర్లలో 7 వికెట్లకు 165 పరుగులు చేసి గెలిచింది. ప్రభ్‌సిమ్రన్ (24 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్సర్లతో 37) ఆకట్టుకున్నాడు. ప్రసిద్ధ్‌కు మూడు వికెట్లు లభించాయి. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా కూపర్ నిలిచాడు.



#### ఆదుకున్న కూపర్-ప్రభ్‌సిమ్రన్

ఓ మాదిరి ఛేదనలో పంజాబ్ రెండో ఓవర్‌లోనే ఓపెనర్ ప్రియాన్ష్ (7) వికెట్‌ను కోల్పోయింది. అలాగే జట్టు మిడిలార్డర్ కూడా దారుణంగా తడబడడంతో ఓ దశలో పంజాబ్ ఓటమి దిశగా సాగింది. కానీ 22 ఏళ్ల వన్‌డౌన్ బ్యాటర్ కూపర్ మాత్రం చివరికంటా నిలిచి జట్టును ఆదుకున్నాడు. ఆరంభంలో అతడికి మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సహకరించాడు. ఈ జోడీ గుజరాత్ బౌలర్లపై ఎదురుదాడికి దిగింది. నాలుగో ఓవర్‌లో ప్రభ్‌సిమ్రన్ 6,6, కూపర్ 6తో రబాడ 19 రన్స్ సమర్పించుకున్నాడు. తర్వాతి ఓవర్‌లోనూ ఈ జంట 13 రన్స్ రాబట్టడంతో పవర్‌ప్లేలో పంజాబ్ 55/1తో నిలిచింది. స్పిన్నర్లను లక్ష్యం చేసుకుని ఈ ఇద్దరూ బౌండరీలు బాదారు. కానీ పదో ఓవర్‌లో ప్రభ్‌సిమ్రన్‌ను రషీద్ అవుట్ చేయడంతో రెండో వికెట్‌కు 76 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఇక ఇక్కడి నుంచి పంజాబ్ తడబాటు మొదలైంది. సారథి శ్రేయాస్ అయ్యర్ (18) రెండు వరుస సిక్సర్లతో జోరు చూపించాడు. కానీ కూపర్ ఆడిన షాట్ నేరుగా తన చేతికి తాకడంతో శ్రేయస్ గాయపడ్డాడు. దీంతో చికిత్స తీసుకున్న వెంటనే అతను అవుటయ్యాడు. శ్రేయ్యస‌తో పాటు శశాంక్ సింగ్ (3), స్టొయినిస్ (0)లను పేసర్ ప్రసిద్ధ్ దెబ్బతీశాడు. దీంతో 110/2 నుంచి స్కోరు 118/6కి చేరడంతో పంజాబ్‌పై ఒత్తిడి పెరిగింది. కూపర్ మాత్రం ఓ 4,6తో తన ధాటిని కొనసాగిస్తూ హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. యాన్సెన్ (9) త్వరగానే అవుట్ కాగా.. చివరి రెండు ఓవర్లలో 16 రన్స్ కావాల్సిన వేళ.. 19వ ఓవర్‌లో బార్ట్‌లెట్ (11 నాటౌట్) 6, కూపర్ 4తో 14 రన్స్ వచ్చాయి. దీంతో పంజాబ్ గెలుపు ఖాయమైంది.

#### కట్టడి చేశారు..

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ ఇన్నింగ్స్‌లో మెరుపులు కరువయ్యాయి. పంజాబ్ బౌలర్లు పొదుపుగా బౌలింగ్ చేస్తూ పరుగులను అడ్డుకున్నారు. టాపార్డర్ క్రీజులో నిలదొక్కుకున్నా ధాటిగా ఆడలేకపోయింది. కనీసం ఒక్క బ్యాటర్ కూడా ఎదురుదాడికి దిగలేదు. దీంతో వీరి ఇన్నింగ్స్‌లో మొత్తంగా మూడు సిక్సర్లే నమోదు కావడం గమనార్హం. రెండో ఓవర్‌లో ఓపెనర్ గిల్ మూడు ఫోర్లతో ఆకట్టుకున్నా ఆ తర్వాత దూకుడు కనిపించలేదు. ఓపెనర్ సాయి సుదర్శన్ (13) నాలుగో ఓవర్‌లోనే వెనుదిరిగాడు. అనంతరం గిల్-బట్లర్ జోడీ దాదాపు ఆరు ఓవర్లపాటు క్రీజులో నిలిచినా రెండో



వికెట్‌కు 46 పరుగులే జత చేరాయి. కుదురుకున్నట్టు కనిపించిన గిల్‌ను పదో ఓవర్‌లో చాహల్ అవుట్ చేశాడు. అయితే 12వ ఓవర్‌లో ఫిలిప్స్ 6,4తో.. తర్వాత ఓవర్‌లో బట్లర్ 6తో స్కోరులో కాస్త కదలిక కనిపించింది. కానీ ఈ జోడీ ఒక ఓవర్ వ్యవధిలోనే పెవిలియన్‌కు చేరింది. మూడో వికెట్‌కు వీరు 36 పరుగులు జత చేశారు. డెత్ ఓవర్లలోనూ గుజరాత్ నుంచి జోరు కనిపించలేదు. 19వ ఓవర్‌లో ఆరు పరుగులకే రెండు వికెట్లు కోల్పోగా.. చివరి ఓవర్‌లో అర్ష్‌దీప్ నాలుగు వైడ్లు, ఓ నోబ్ పుణ్యమా అంటూ 12 రన్స్ రావడంతో స్కోరు 160 దాటింది. ఓవరాల్‌గా చివరి ఐదు ఓవర్లలో 34 పరుగులే చేసి మూడు వికెట్లు కోల్పోయింది.

#### స్కోరుబోర్డు

గుజరాత్: సాయిసుదర్శన్ (సి) శ్రేయాస్ (బి) యాన్సెన్ 13, గిల్ (సి) కనోలి (బి) చాహల్ 39, బట్లర్ (సి) బార్ట్‌లెట్ (బి) చాహల్ 38, ఫిలిప్స్ (సి) యాన్సెన్ (బి) వైశాక్ 25, సుందర్ (సి) అర్ష్‌దీప్ (బి) వైశాక్ 18, షారుక్ (సి) అర్ష్‌దీప్ (బి) వైశాక్ 4, తెవాటియా (నాటౌట్) 11, రషీద్ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు: 14; మొత్తం: 20 ఓవర్లలో 162/6. వికెట్ల పతనం: 1-37, 2-83, 3-119, 4-129-4, 5-144, 6-150. బౌలింగ్: అర్ష్‌దీప్ 4-0-42-0, బార్ట్‌లెట్ 4-0-36-0, యాన్సెన్ 4-0-20-1, వైశాక్ 4-0-34-3, చాహల్ 4-0-28-2.

పంజాబ్: ప్రియాన్ష్ (సి) అశోక్ (బి) రబాడ 7, ప్రభ్‌సిమ్రన్ (సి) ప్రసిద్ధ్ (బి) రషీద్ 37, కూపర్ (నాటౌట్) 72, శ్రేయాస్ (సి) సుందర్ (బి) ప్రసిద్ధ్ 18, నేహల్ (సి) గిల్ (బి) సుందర్ 3, శశాంక్ (సి) బట్లర్ (బి) ప్రసిద్ధ్ 4, స్టొయినిస్ (సి) రషీద్ (బి) ప్రసిద్ధ్ 0, యాన్సెన్ (సి) గిల్ (బి) అశోక్ 9, బార్ట్‌లెట్ (నాటౌట్) 11, ఎక్స్‌ట్రాలు: 4; మొత్తం: 19.1 ఓవర్లలో 165/7. వికెట్ల పతనం: 1-7, 2-83, 3-110, 4-113, 5-118, 6-118, 7-144. బౌలింగ్: సిరాజ్ 2-0-15-0, రబాడ 3-0-34-1, అశోక్ 3-0-31-1, రషీద్ 4-0-29-1, సుందర్ 3.1-0-27-1, ప్రసిద్ధ్ 4-0-29-3.


# కావ్య మారన్‌కు పోటీగా అనన్యా బిర్లా

ఐపీఎల్ అంటే కేవలం సిక్సర్లు, ఫోర్ల వర్షమే కాదు.. గ్లామర్ హంగామా కూడా. ప్రతి సీజన్‌లో మైదానంలో ఆటగాళ్లు ఎంతగా అలరిస్తారో, గ్యాలరీలో ఉండే ఫ్రాంచైజీ ఓనర్లు అంతకంటే ఎక్కువ క్రేజ్ సంపాదించుకుంటారు. ఇప్పటివరకు ఐపీఎల్ అనగానే అందరికీ గుర్తొచ్చేది సన్‌రైజర్స్ హైదరాబాద్ సీఈఓ కావ్య మారన్. ఆమె ఇచ్చే ఎక్స్‌ప్రెషన్స్‌కు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అయితే 2026 సీజన్‌లో ఈ బ్యూటీ వార్ సరికొత్త మలుపు తిరిగింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టును ఆదిత్య బిర్లా గ్రూప్ కళ్లు చెదిరే ధరకు దక్కించుకోవడంతో, ఆ జట్టు ముఖచిత్రంగా అనన్యా బిర్లా ఎంట్రీ ఇచ్చారు. ప్రముఖ పారిశ్రామికవేత్త కుమార మంగళం బిర్లా కుమార్తె అనన్యా బిర్లా ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్‌లో చేరడం లీగ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఆదిత్య బిర్లా గ్రూప్ ఏకంగా రూ. 16,706 కోట్లతో ఈ జట్టును దక్కించుకోవడంతో అనన్య ఇప్పుడు ఆర్‌సీబీకి ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఆమె రాకతో సోషల్ మీడియాలో అనన్య ఫాలోవర్ల సంఖ్య ఒక్కసారిగా 4 లక్షల నుంచి 2 మిలియన్లకు పైగా పెరిగిపోయింది. నెటిజన్లు ఆమెను 'నేషనల్ క్రష్' అని, ఆర్‌సీబీకి దొరికిన 'లక్కీ చార్మ్' అని కొనియాడుతున్నారు. ఆమె ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి.మరోవైపు సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్ క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. గత కొన్నేళ్లుగా ఐపీఎల్‌లో మోస్ట్ పాపులర్ లేడీ ఓనర్‌గా ఆమె కొనసాగుతున్నారు. వేలంలో ఆమె చేసే హడావుడి, గ్రౌండ్‌లో టీమ్ గెలిచినప్పుడు ఇచ్చే చిరునవ్వుకు ఫిదా కాని వారుండరు. ఇప్పుడు అనన్యా బిర్లా గట్టి పోటీ ఇస్తున్నా, సన్‌రైజర్స్ ఫ్యాన్స్ మాత్రం "ఎవరు వచ్చినా కావ్య మారన్ స్థానం వేరు" అంటూ సోషల్ మీడియాలో గట్టిగా వాదిస్తున్నారు. కావ్యానే ఐపీఎల్ రియల్ క్వీన్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మార్చి 28న జరిగిన ఆర్‌సీబీ వర్సెస్ ఎస్‌ఆర్‌హెచ్ ఓపెనింగ్ మ్యాచ్‌లో ఆట కంటే కూడా అనన్య, కావ్యల మీదనే కెమెరాలు ఎక్కువగా ఫోకస్ చేశాయి. దీంతో ఎక్స్ (ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్‌లో వీరిద్దరిపై మీమ్స్, ఎడిట్స్ వైరల్ అవుతున్నాయి. "ఐపీఎల్





డాటర్స్" అలాగే "ఎవరి వైపు ఎక్కువ కెమెరాలు తిరుగుతాయి?" అనే హ్యాష్ ట్యాగ్‌లు ట్రెండ్ అవుతున్నాయి. అనన్యను 'న్యూ కావ్య మారన్' అని కొందరు అంటుంటే, ఎస్‌ఆర్‌హెచ్ ఫ్యాన్స్ మాత్రం కావ్యానే సీనియర్ అని, ఆమె ఇన్వాల్వ్‌మెంట్ వేరని వెనకేసుకొస్తున్నారు.అనన్యా బిర్లా ఫ్యామిలీ సపోర్ట్ వల్ల హైలెట్ అయిన అమ్మాయి కాదు. ఆమె కూడా తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ అందుకుంటున్నారు. వ్యాపారవేత్త అలాగే ఇంటర్నేషనల్ పాప్ సింగర్ కూడా. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో చదువుకున్న ఆమె, 17 ఏళ్ల వయసులోనే 'స్వతంత్ర మైక్రోఫిన్' సంస్థను స్థాపించి సక్సెస్ అయ్యారు. సంగీత రంగంలో కూడా ఆమెకు గొప్ప పేరుంది. ఆమె పాడిన ఇంగ్లీష్ సాంగ్స్ ప్లాటినం సర్టిఫికేషన్ కూడా పొందాయి. ఇప్పుడు క్రికెట్ రంగంలోకి అడుగుపెట్టడం ఆమె కెరీర్‌లో మరో పెద్ద మలుపు.డబ్బు పరంగా చూస్తే అనన్యా బిర్లా, కావ్య మారన్ కంటే చాలా ముందున్నారు. బిర్లా కుటుంబానికి సుమారు 19.1 బిలియన్ డాలర్ల ఆస్తులు ఉంటే, మారన్ కుటుంబానికి 2.57 బిలియన్ డాలర్ల ఆస్తులు ఉన్నాయి. వ్యక్తిగత ఆస్తుల పరంగా కూడా అనన్యదే పైచేయి. అయితే ఐపీఎల్ మేనేజ్‌మెంట్ క్రికెట్ ఆపరేషన్స్‌లో కావ్యకు ఎక్కువ అనుభవం ఉంది. సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ వంటి ఇతర దేశాల లీగ్ జట్లను కూడా ఆమె విజయవంతంగా నడిపిస్తున్నారు. ఇప్పుడు అనన్య కూడా అదే స్థాయిలో ఆర్‌సీబీని నడిపిస్తారో లేదో చూడాలి. గతంలో ఐపీఎల్ అనగానే నీతా అంబానీ, ప్రీతి జింటా, జూహీ చావ్లా పేర్లు వినిపించేవి. వారి నాయకత్వంలో ఆయా జట్లు ఎన్నో విజయాలు సాధించాయి. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. యువతరం ప్రతినిధులుగా కావ్య మారన్, అనన్యా బిర్లా సోషల్ మీడియాలో ఎక్కువగా వైరల్ అవుతున్నారు. వీరు కేవలం ఓనర్లుగానే కాకుండా, సోషల్ మీడియా ఐకాన్స్‌గా మారిపోయారు. గ్లామర్ బిజినెస్ వ్యూహాలను కలగలిపి ఐపీఎల్‌ను మరో స్థాయికి తీసుకెళ్తున్నారు. నిజానికి ఈ బ్యూటీ వార్ వల్ల ఐపీఎల్‌కు గ్లామర్ పెరగడమే కాకుండా వ్యూయర్‌షిప్ కూడా పెరుగుతోంది. మైదానంలో జట్ల మధ్య పోటీ ఎలా ఉన్నా, గ్యాలరీలో ఈ లేడీ ఓనర్ల సందడి ప్రేక్షకులకు కనువిందు చేస్తోంది. ఈ సీజన్‌లో ఈ ఇద్దరు 'వైరల్ గర్ల్స్' లో ఎవరి టీమ్ కప్పు గెలుస్తుందో చూడాలి.





# బిగ్‌బాస్ బ్యూటీతో మహమ్మద్ సిరాజ్ డేటింగ్..?

టీమిండియా స్టార్ పేసర్, హైదరాబాద్ డీఎస్పీ మహమ్మద్ సిరాజ్.. బిగ్ బాస్ ఫేమ్ మహిరా శర్మతో పీకల్లోతు ప్రేమలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఇద్దరూ ఒకే కాఫీ షాప్‌లో కలిసి కనిపించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ కాఫీ షాప్ నుంచి ఈ ఇద్దరూ విడివిడిగా బయటకు వచ్చినప్పటికీ, ఒకే సమయంలో అక్కడే ఉండటంతో సందేహాలు మొదలయ్యాయి. వీరిద్దరూ కలిసి క్వాలిటీ టైమ్ గడిపారని, ఈ ఇద్దరి మధ్య సంథింగ్ సంథింగ్ నడుస్తుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.అయితే ఈ డేటింగ్ వార్తలపై మహమ్మద్ సిరాజ్, మహిరా శర్మ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అలాగని ఖండించను లేదు. సిరాజ్, మహిరా శర్మ డేటింగ్‌లో ఉన్నారని వార్తలు రావడం ఇదే తొలిసారి కాదు. 2024 చివర్లోనే ఈ ప్రచారం మొదలైంది. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒకరినొకరు ఫాలో అవ్వడం, ఫొటోలకు లైక్ చేసుకోవడంతో ఈ పుకార్లు మొదలయ్యాయి. గతేడాది ఈ డేటింగ్ వార్తలను సిరాజ్ ఖండించాడు. అవన్నీ అవాస్తవం, నిరాధారమైనవని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పెట్టాడు. ఆ వెంటనే ఆ పోస్ట్‌ను తొలగించాడు. మహిరా కూడా ఈ పుకార్లను ఖండించింది. తాను ఎవరితోనూ డేటింగ్‌లో లేనని, తన కెరీర్‌పై మాత్రమే ఫోకస్ పెట్టానని స్పష్టం చేసింది. కానీ ప్రతీ సెలెబ్రిటీ కపుల్ ఇలానే చెబుతుందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.ఐపీఎల్ 2026 సీజన్ నేపథ్యంలో మహమ్మద్ సిరాజ్ గుజరాత్ టైటాన్స్‌కు ఆడుతుండటంతో ఈ డేటింగ్ పుకార్లు మరోసారి తెరపైకి వచ్చాయి. పంజాబ్ కింగ్స్‌తో మరికాసేపట్లో ప్రారంభమయ్యే తొలి మ్యాచ్‌తో గుజరాత్ టైటాన్స్ తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్న సిరాజ్.. ఈ సీజన్‌లో మెరుగైన ప్రదర్శన చేయాలనే పట్టుదలతో ఉన్నాడు. జమ్మూ కశ్మీర్‌లో 1997లో పుట్టిన మహిరా శర్మ.. మోడల్‌గా కెరీర్ ప్రారంభించింది. సీరియల్స్‌తో యాక్టింగ్‌వైపు వచ్చింది. నాగిన్ 3 అనే సీరియల్‌లో 'చుర్చురి' పాత్రతో గుర్తింపు పొందింది. కుండలి భాగ్య, బేపనా ప్యార్ సీరియల్స్‌తో కూడా ఆమె పాపులారిటీని సొంతం చేసుకుంది. సల్మాన్ ఖాన్ హోస్ట్ చేసిన బిగ్ బాస్ హిందీ సీజన్ 13లో కంటెస్టెంట్‌గా పాల్గొని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఈ షోలో పరాస్ చాబ్రాతో ఆమె స్నేహం అప్పట్లో పెద్ద హాట్ టాపిక్ అయ్యింది. పంజాబీ ఇండస్ట్రీలో ఆమె ఒక టాప్ మోడల్.ముఖ్యంగా లెహంగా సాంగ్ ఆమెకు భారీ క్రేజ్ తెచ్చిపెట్టింది. ఈ పాట యూట్యూబ్‌లో 100 కోట్లకు పైగా వ్యూస్ సాధించింది. 'కడే హా కడే నా', 'లెంబర్గిన్ని' వంటి పంజాబీ సినిమాల్లో హీరోయిన్‌గా నటించారు. మహిరా శర్మకు ఇన్‌స్టాగ్రామ్‌లో లక్షలాది మంది ఫాలోవర్లు ఉన్నారు. ప్రస్తుతానికి ఆమె హిందీ వెబ్ సిరీస్‌లు , పంజాబీ సినిమా ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.

# రాజకీయాల్లోకి టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్



పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. 2026 మార్చి 31న భారత టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రాష్ట్ర మాజీ బీజేపీ అధ్యక్షుడు సుకాంత మజుందర్ సమక్షంలో ఆయన భారతీయ జనతా పార్టీలో చేరి కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ చేరిక బీజేపీకి అదనపు బలాన్నిచ్చింది. యువతను ఆకర్షించే వ్యూహాత్మక అడుగుగా పార్టీ భావిస్తోంది. లియాండర్ పేస్ ఈ ఎన్నికల్లో పోటీ చేయకపోయినా, ప్రచారంలో కీలక పాత్ర పోషిస్తూ యువ ఓటర్లపై సానుకూల ప్రభావం చూపుతారని బీజేపీ నమ్ముతోంది.లియాండర్ పేస్ 1973 జూన్ 17న కోల్‌కతాలో క్రీడా నేపథ్యమున్న కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి వెంకట్రామన్ 1972 మ్యూనిచ్ ఒలింపిక్స్‌లో హాకీ కాంస్యం సాధించగా, తల్లి జెన్నిఫర్ 1980 ఆసియా బాస్కెట్‌బాల్ జట్టుకు నాయకత్వం వహించారు. గత ఏడాది ఆయన తండ్రి కన్నుమూశారు.పేస్ 1996 అట్లాంటా ఒలింపిక్స్‌లో పురుషుల సింగిల్స్‌లో బ్రెజిల్‌కు చెందిన ఫెర్నాండో మెలిగెనిని ఓడించి కాంస్యం గెలిచారు. వ్యక్తిగత ఒలింపిక్ పతకం సాధించిన కేడీ జాదవ్ తర్వాత తొలి భారతీయుడు ఆయనే. ఆయనకు 1990 అర్జున, 1996 ఖేల్ రత్న, 2001 పద్మశ్రీ, 2014 పద్మభూషణ్ పురస్కారాలు లభించాయి. పురుషుల సింగిల్స్‌లో గ్రాండ్‌స్లామ్‌లు లేకున్నా డబుల్స్‌లో పేస్ చరిత్ర సృష్టించారు. పురుషుల డబుల్స్‌లో మొత్తం ఎనిమిది గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు (2012 ఆస్ట్రేలియన్ ఓపెన్ సహా పలుమార్లు ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్, యూఎస్ ఓపెన్) కైవసం చేసుకున్నారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ఆయన పది గ్రాండ్‌స్లామ్ టైటిళ్లతో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. మూడు ఆస్ట్రేలియన్ ఓపెన్, ఒక ఫ్రెంచ్ ఓపెన్, నాలుగు వింబుల్డన్, రెండు యూఎస్ ఓపెన్ టైటిళ్లు ఇందులో ఉన్నాయి. ఈ అద్భుత రికార్డు ఆయన్ని టెన్నిస్ చరిత్రలో అత్యుత్తమ డబుల్స్ ఆటగాళ్లలో ఒకరిగా నిలబెట్టింది.

# కథనార్‌తో మళ్లీ బలమైన పాత్రలో అనుష్క

## ట్రైలర్ విడుదల చేసిన చిత్రబృందం

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి 'బాహుబలి' తర్వాత సినిమాల ఎంపికలో జాగ్రత్తగా ముందుకు సాగుతున్న సంగతి తెలిసిందే. అడపాదడపా సినిమాలు చేస్తూ వస్తున్న ఆమె ఇటీవల 'ఘాటీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చినా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. అయితే ఇప్పుడు భారీ అంచనాల మధ్య మలయాళంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ మూవీ 'కథనార్'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.శ్రీ గోకులం మూవీస్ బ్యానర్‌పై గోకులం గోపాలన్ నిర్మాణంలో, దర్శకుడు రోజిన్ థామస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో అనుష్కతో పాటు జయసూర్య, ప్రభుదేవ , సనూప్ సన్, వినీత్, శాండీ మాస్టర్, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మలయాళంలో రూపొందుతున్న ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. తాజాగా విడుదలైన 'కథనార్' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. విజువల్స్, సెట్టింగ్స్, పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ట్రైలర్‌లో అనుష్క కనిపించిన తీరు, ఆమె పాత్రలో ఉన్న గంభీరత, మిస్టరీ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా చెప్పాలంటే, ఈ సినిమాలో ఫాంటసీ, హారర్, థ్రిల్లర్ అంశాలను మేళవించి రూపొందించినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగాయి. 'కథనార్'తో అనుష్క మళ్లీ బలంగా కంబ్యాక్ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు.





# వరుస సినిమాలో ప్రభాస్ బిజీ

ప్రస్తుతం స్టార్ హీరోలు ఏడాదికి ఒక సినిమాని రిలీజ్ చేయడానికే భారీగా శ్రమిస్తున్న సమయంలో, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మాత్రం తన పని తీరుతో ఏకకాలంలో మూడు భారీ ప్రాజెక్టులను నిర్వహిస్తూ చిత్రపరిశ్రమలో చర్చనీయాంశంగా మారారు. ప్రస్తుతం ప్రభాస్ 'స్పిరిట్', 'ఫౌజీ', 'కల్కి 2' వంటి మూడు భారీ బ్జడెట్ చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ మూడు సినిమాలు భిన్నమైన కథాంశాలు, వేర్వేరు పాత్రలతో తెరకెక్కుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఒకేసారి షూటింగ్‌లలో పాల్గొనడం పెద్ద సవాలే. రెండు మూడు నెలలుగా 'ఫౌజీ', 'స్పిరిట్' షూటింగ్‌లలో నిరంతరం పాల్గొంటున్న ప్రభాస్, ఇప్పుడు 'కల్కి 2' షూటింగ్‌కు కూడా రెడీ అవుతున్నారు. ఇప్పటివరకు ఆయన లేకుండా తీసిన సన్నివేశాలను పూర్తి చేసిన దర్శకుడు నాగ్ అశ్విన్, ఇక నుంచి ప్రభాస్‌తో కూడిన షూటింగ్‌ను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. మూడు సినిమాలు ఒకేసారి చేయడం వల్ల ప్రభాస్ షెడ్యూల్ మరింత బిజీగా మారనుంది. రాత్రింబవళ్లు షూటింగ్‌లతో గడపాల్సి వస్తోంది. ప్రతి సినిమాలో వేర్వేరు లుక్స్, బాడీ లాంగ్వేజ్ అవసరం కావడంతో పాత్రల మధ్య తేడాను కచ్చితంగా చూపించాల్సిన బాధ్యత కూడా ఉంది. ప్రభాస్ పనితీరు ఆయన ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌ను స్పష్టంగా చూపిస్తోంది. గతంలో కూడా 'సలార్', 'కల్కి 2898', 'ఆదిపురుష్' వంటి సినిమాలను ఒకేసారి బ్యాలెన్స్ చేసిన అనుభవం ఆయనకు ఉంది. అయితే ఇప్పుడు పరిస్థితులు మరింత కఠినంగా ఉండటంతో ఆయనపై ఒత్తిడి కూడా పెరిగింది. ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో ఉన్న చాలా మంది స్టార్ హీరోలు ఒకేసారి ఒక్క ప్రాజెక్ట్‌పైనే దృష్టి సారిస్తుంటే, ప్రభాస్ మాత్రం తన పని వేగంతో అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.



# రామాయణ టీజర్ 2న విడుదల

బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణ'. దాదాపు రూ.3000 కోట్ల బ్జడెట్‌తో రాబోతున్న ఈ చిత్రం దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ఈ సినిమా టీజర్‌కు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ క్లియరెన్స్ ఇచ్చింది. ఈ చిత్రం నుంచి 'రామ' పేరుతో రాబోతున్న ఈ టీజర్ విడుదలకు ముందు సెన్సార్ బోర్డు నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో ఏప్రిల్ 2న టీజర్ విడుదల చేయడానికి మార్గం సుగమమైంది. దీనితో పాటు ఈ టీజర్ నిడివికి సంబంధించిన వివరాలు కూడా వెల్లడయ్యాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, 'రామ' టీజర్ రన్‌టైమ్ 2 నిమిషాల 38 సెకన్లుగా ఉంది. ఈ టీజర్‌కు సెన్సార్ బోర్డు యూనివర్సల్ రేటింగ్ ఇచ్చింది, దీంతో ఈ టీజర్‌ను అన్ని వయసుల వారు థియేటర్‌లలో వీక్షించవచ్చు. ఇప్పటివరకు చిత్రబృందం కేవలం టైటిల్ వీడియోతో పాటు 3 నిమిషాల 3 సెకన్ల నిడివి గల 'రామాయణ: ది ఇంట్రడక్షన్' అనే క్లిప్‌ను మాత్రమే పంచుకుంది. భారీ వీఎఫ్ఎక్స్ హంగులతో కూడిన ఆ వీడియోలో శ్రీరాముడిగా రణబీర్ కపూర్, రావణుడిగా కన్నడ స్టార్ యష్ లుక్‌లకు సంబంధించిన ఫస్ట్ లుక్‌లను చూపించారు.అయితే ఇప్పుడు రాబోతున్న టీజర్ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఈ దృశ్యకావ్యం 2026 నవంబర్‌లో దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# యూట్యూబ్‌లో దురంధర్-2

## ఫిర్యాదుతో తొలగించిన నిర్వాహకులు



బాలీవుడ్ నటుడు రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ చిత్రం 'ధురంధర్ 2' పైరసీ ఉచ్చులో చిక్కుకుంది. బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లతో దూసుకుపోతున్న ఈ చిత్రం.. యూట్యూబ్‌లో లీక్ కావడం కలకలం రేపుతుంది. ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా నడుస్తున్న ఈ సినిమా పూర్తి నిడివి గల పైరేటెడ్ వెర్షన్‌ను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు యూట్యూబ్‌లో అక్రమంగా అప్‌లోడ్ చేశారు. దీంతో మొబైల్ ద్వారా రికార్డ్ చేసిన దాదాపు 4 గంటల నిడివి గల ఈ వీడియోను అప్పటికే వేలాది మంది నెటిజన్లు వీక్షించారు. అయితే ఈ పైరసీ అప్‌లోడ్‌ను గమనించిన అభిమానులు వెంటనే సోషల్ మీడియా వేదికగా దర్శకుడు ఆదిత్య ధర్‌ను ట్యాగ్ చేస్తూ అలర్ట్ చేశారు. ఇక అభిమానుల నుంచి వచ్చిన సమాచారంతో చిత్రబృందం తక్షణమే రంగంలోకి దిగి, యూట్యూబ్ యాజమాన్యానికి ఫిర్యాదు చేయగా.. ఆ పైరేటెడ్ లింక్‌ను విజయవంతంగా డిలీట్ చేసింది యూట్యూబ్. మరోవైపు ఈ పైరసీ అడ్డంకులు వలన సినిమా బాక్సాఫీస్ వద్ద మాత్రం జోరు తగ్గలేదు. కేవలం రెండు వారాల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1400 కోట్ల మైలురాయికి చేరువలో ఉంది. ఇప్పటికే నార్త్ అమెరికాలో అత్యధిక వసూళు సాధించిన భారతీయ చిత్రంగా నిలిచి 'బాహుబలి 2' రికార్డులను సైతం అధిగమించింది. రణవీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, ఆర్ మాధవన్, అర్జున్ రాంపాల్ వంటి భారీ తారాగణం నటించిన ఈ చిత్రం ప్రస్తుతం రికార్డుల వేటను కొనసాగిస్తోంది.

# విమర్శలను పట్టించుకోవడం మానేశా

## నిర్మాత కొణిదెల నీహారిక

తాను ఏం చేసినా కొందరు విమర్శిస్తూనే ఉన్నారని, అందుకే అలాంటివారిని పట్టించుకోవడం మానేసినట్లు నిర్మాత నిహారిక చెప్పారు. ఆమె సొంత బ్యానర్‌పై వస్తోన్న చిత్రం 'రాకాస' సంగీత్ శోభన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు మానస శర్మ దర్శకురాలు. ఈ మూవీ ఏప్రిల్ 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా టీమ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. అందులో నిహారిక మాట్లాడుతూ.. నిర్మాతగా కెరీర్ ప్రారంభించగానే ఎన్నో విమర్శలు ఎదురయ్యాయని అన్నారు. కమిటీ కుర్రోళ్లుతో 11 మంది కొత్త వాళ్లను పరిచయం చేశాను. అప్పుడు చాలామంది కామెంట్స్ చేశారు. ఎందుకు చేస్తున్నావు ఇదంతా.. తెలిసిన వాళ్లతో సినిమాలు చేయచ్చు కదా అన్నారు. ఇప్పుడు 'రాకాస' చేస్తుంటే 'కమిటీ కుర్రోళ్లు' లాంటి కథలు చేయచ్చు కదా.. ఇలాంటి వీఎఫ్ఎక్స్‌లు ఎందుకు అన్నారు. చిన్నచిన్న వాళ్లతో సినిమాలు చేయచ్చు కదా అని మరికొందరు అన్నారు. నేనేం చేసినా మాటలు అనేవాళ్లు అంటూనే ఉన్నారు. అందుకే నేను చేయాలనుకున్నది చేస్తూనే ఉంటాను. నిర్మాతగా ప్రతి సినిమా నుంచి నేర్చుకుంటూనే ఉన్నాను. కొణిదెల కుటుంబం నాకు ఎంత ముఖ్యమో నా బ్యానర్ పింక్ ఎలిఫెంట్ ఫ్యామిలీ కూడా అంతే ముఖ్యం అని నిహారిక అన్నారు.



Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA